వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 20 మే 2023

# వ్యక్తి హత్య

పీలేరు, మే 19 ప్రభాతవార్త:

సినీ ఫక్కీలో వ్యక్తి హత్యకు గురైన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది ఎస్సై నరసింహుడుకథనం మేరకు వివరాలు పట్టణంలోని బాలాజీ టాకీస్ పక్క వీధిలో నివాసం ఉన్న మహ్మదాలీ(35) స్థానిక చిత్తూరు మార్గంలో చికెన్ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం ఇంటిలో నిద్రిస్తుండగా ఒక వ్యక్తి వచ్చి తలుపుతట్టాడు. ఇతను తలుపులు తీసి చూడగానే వెలుపల ఉన్న వ్యక్తి కత్తితో దాడికి పాల్పడ్డాడు. కత్తి పోట్లు తాళలేక బాధితుడు కేకలు వేయడంతో దుండగులు అక్కడి నుంచి పారిపోయాడు సంఘటనా స్థలం పోలీసు స్టేషన్కు దగ్గరగా ఉండటంతో అక్కడికి చేరుకున పోలీసులు క్షతగాత్రున్ని పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మతిచెందినట్లు ధవీకరించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మైనార్టీల పక్షపాతి సిఎం వైఎస్ జగన్

### ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, మే 19 ప్రభాతవార్త



మైనార్టీలకు చేతనైన మేర సేవ చేయాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అభిమతమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యేను రాజంపేట, నందలూరు మండలాల మైనార్టీ నేతలు సయ్యద్ అమీర్, జాహిద్ అలీ, మసూద్ అలీఖాన్, కరిముల్లాఖాన్, ఖాదర్బాషా, సత్తార్, అబ్దుల్లాలు కలిశారు. హజ్యాత్రకు వెళ్తున్న హాజీలకు వారి ఖాతాల్లో నిధులు జమ చేసిన సిఎంను మైనార్టీలు ఎప్పుడూ మరచిపోరని పేర్కొన్నారు. సిఎంకు కృతజ్ఞతలు తెలపాలని కోరుతూ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు.

# అభివృద్ధి సంక్షేమమే మా అజెండా

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి, మే 19 ప్రభాతవార్త :

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పాలనను సాగిస్తున్నారని శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, అన్నమయ్య జిల్లా రాయచోటి అధ్యక్షులు గడికోట శ్రీకాంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాయచోటిలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు వ్యక్తిగత దూషణలపై శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా కొనసాగిన బాబు తన పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇవి అని చెప్పుకోలేని తండ్రి, తనయులు రోడ్డెక్కి రాష్ట్రంలో అలజడులు సృష్టించే కార్యక్రమానికి దిగజారారన్నారు. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో కొత్త కొత్త సమస్యలతో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల గుండెల్లో శాశ్వత స్థానాన్ని దక్కించుకున్న జగన్మోహన్ రెడ్డి పై వ్యక్తిగతంగా దూషణలకు దిగడం సిగ్గుచేటు అన్నారు... ప్రజలకు ఏమి చేయలేని మీకు ఓట్లు అడిగే హక్కు లేదని దెప్పి పొడిచారు. ఎన్నికల సమయం వస్తోంది గతంలో ఓడిపోయాం.. ఇప్పుడు గెలిపించాలని టి డి పి కోరడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో ఏమి అభివృద్ధి చేశాం, ఇప్పుడు ఏమి చేయబోతాం అని చెప్పకుండా, 2014-2019 మధ్య కాలంలో ప్రజలకు ఏమి మేలు చేశామో చెప్పకుండా, జగన్



ప్రభుత్వం ఫలానా తప్పు చేస్తోందని తెలియ పరచకుండా ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరుతున్నారన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో వున్నప్పుడు, కరోన పరిస్థితుల్లోనూ మేడలు, బంగ్లాలలో దాక్కుని, బయటకు రాకుండా ఉండి, ఇప్పుడు ఎన్నికలు వస్తున్నందున ఏమి ఉద్ధరించడానికి బయటకు వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. విశ్వసనీయత లేనప్పుడు ప్రజలు ఎందుకు టి డి పి కి ఓటు వేయాలని శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను విమర్శించడమే ధ్యేయంగా టి డి పి పెట్టుకుందన్నారు. మ్యానిఫెస్టో ను ఆన్ లైన్ లో లేకుండా చేసిన ఘనత టిడిపి ది అయితే, వైఎస్ జగన్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను, మ్యానిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి పవిత్ర గ్రంధాలుగా భావించి, అధికారం చేపట్టిన నాలుగేళ్ళ కాలంలో 98 ఎనిమిది శాతానికి పైగా ఎన్నికల హామీలను నెరవేర్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని, ప్రజలకు మంచి చేశామని చెప్పేందుకు ప్రజల దగ్గరికి ఎంఎల్ఏ లను సీఎం జగన్ పంపిస్తున్నారన్నారు.

ఎప్పుడూ వ్యక్తిగత దూషణలు, ఎల్లో మీడియా తప్పుడు రాతలతో టిడిపి వాళ్ళు రెచ్చిపోతున్నారే కానీ, ప్రజా సమస్యలపై స్పందించడం లేదన్నారు. రామోజీ రావు తన చిట్స్ లో మోసాలు చేశారని పదే పదే ఉండవల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతుంటే , ఉండవల్లితో ఎందుకు ఈ విషయం పైన చర్చ పెట్టక పోవడం ఎంతవరకు సమంజసమన్నారు. వివేకా హత్యకేసులో సంబంధం లేనివారిని అందులోకి లాగుతున్నారన్నారు. గతంలో సి.బి.ఐ ని రాష్ట్రంలోకి రానివ్వనని చంద్రబాబు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఒక స్టాండ్ ఉందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రజా స్వామ్య బద్దంగా అన్ని విషయాలలోనూ పార్టీ వ్యవహరిస్తోందన్నారు. మతత్వ పార్టీలతో పొత్తు పెట్టుకోలేదన్నారు. చంద్రబాబు తాను గొప్ప లౌకిక వాదినని, మోడీ గొప్ప వీరుడని చంద్రబాబు మాట్లాడుతుంటారని, చంద్రబాబు పాలన అంతా అస్తవ్యస్తంగా జరిగిందన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పుపై సమాధానం చెప్పాలి

## తెదేపా జాతీయనేత విలేకరుల సమావేశం

పీలేరు, మే 19 ప్రభాతవార్తః

తెదేపా కార్యాలయంలో స్తానిక విలేకరులతో తెదేనపా జాతీయనేత నల్లారి కిశోర్కుమార్రెడ్డి మాట్లాడుతూ ఆవులపల్లె, ముదివేడు, నేతిగుంటపల్లె, రిజర్వాయర్లుకు సంబంధించిన పనులు నిలిపివేయాలన్న సుప్రీంకోర్టు, ఎన్జీటీ తీర్పుపై వైకాపా మంత్రులు ఏం సమాధానం చెబుతారు,,? రిజర్వాయర్ల పరిధిలోని నిర్వాసితులకు సీఎం ఎప్పుడు న్యాయం చేస్తారు, చట్టాలు మాకు చుట్టాలన్నట్లు ప్రవర్తించి చివరకు న్యాయస్థానాల్లో, ఎన్జీటీలో భంగపడ్డారు. పరిహారం ఊసులేక నిర్వాసితులు లబోదిబోమంటుంటే జగన్రెడ్డి, మంత్రులకు చీమకుట్టినట్టు లేదన్నారు. అసలు మాకు ఎలాంటి రిజర్వాయర్లు అక్కర్లేదనే పరిస్థితి కి నిర్వాసితులు వచ్చారంటే వారి వేదనకు రోదనకు కారణం ఈప్రభుత్వమే అంటూ ప్రశ్నించారు. రైతులకు తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు, కిశోర్కుమార్రెడ్డి ఎప్పుడు వ్యతిరేకం కాదన్నారు. తప్పుచేసిన అధికారుల్ని కఠినంగా శిక్షించి నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండు చేశారు. సు ప్రంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు గతంలో ఎన్జీటీ తీర్పు రాష్ట్ర



విలేకరుల సమావేశంలోమాట్లాడుతున్న జాతీయ నేత కిశోర్కుమార్రెడ్డి

ప్రభుత్వానికి చెంప పెట్టు అని రాష్ట్రంలో దోపిడీరాజ్యం సాగుతోందన్నారు. పర్యావరణ చట్టాలు కాపాడాలనే బాధ్యతను సీఎం, మంత్రులు విస్మరించడం సిగ్గుచేటన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఆవులపల్లె ప్రాజెక్టు నిర్మాణం ప్రశ్నార్థకంగా మార్చిందని కిశోర్కుమార్రెడ్డి స్పష్టం చేశారు. ఈఎస్ఈఐఏ సెప్టెంబరు 8న ఇచ్చిన తీర్పుని కూడా ఎన్జీటీ రద్దుచేసింది. రాష్ట్ర జలవనరులశాఖకురూ.100కోట్లు జరిమానా విధించారన్నారు.

# హజ్ యాత్రికులకు అండగా సిఎం జగన్



రాయచోటి, మే 19 ప్రభాతవార్త :

హజ్ యాత్రికులపై అదనపు భారం పడకుండా ఆదుకుని అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాయచోటి షర్బుద్దీన్, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. శుక్రవారం పట్టణంలోని సర్కార్ జీ కార్యాలయంలో అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ హైదరాబాద్, బెంగళూరుతో పోలిస్తే విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే 1,813 మందిపై దాదాపు రూ.83 వేల వంతున అదనపు భారం పడుతుందని సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించారని చెప్పారు. రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికులపై పడుతున్న అదనపు భారాన్ని ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చిన సీఎం వైఎస్ జగన్ రూ.14.51 కోట్లు విడుదల చేయడం ముస్లిం సమాజం పట్ల ఆయనకున్న ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దు

## - ఇంటి వద్ద ఉంటూ అధిక ఆదాయం అనే లింకులో తెరవద్దు

## - జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

కడప క్రైం, మే 19, ప్రభాతవార్త:

ఇంటి వద్ద ఉంటూ ఉద్యోగాలు చేస్తూ రోజుకు రూ.వేలల్లో సంపాదించండి అంటూ వచ్చే మెసేజ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు అమాయకులైన వారిని మాయమాటలతో మభ్య పెడుతూ మెసేజ్ లింక్తో ఉన్న నకిలీ వెబ్ సైట్ల పేరు చెబుతూ యూట్యూబ్లలో యాడ్స్ ప్రమోషన్ చేస్తే భారీగా కమిషన్ ఇస్తామని ఆశ చూపి మోసాలకు తెగబడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎస్పీ తెలిపారు. ఇందుకు కొంత పెట్టుబడి పెట్టాలంటూ మాయ మాటలతో ఆశ చూపి ఇన్కంట్యాక్స్, ప్రాసెసింగ్ ఛార్జీల పేరిట రూ.లక్షలకు లక్షలు కొల్లగొడుతున్నారన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్లకు స్పందించవద్దన్నారు.

### జాబ్ పేరిట సైబర్ మోసం చేస్తారిలా..

మొబైల్కు ఒక టెక్ట్స్ మెసేజ్ పంపి ఆ లింకు ఓపెన్ చేయగా అందులో పార్ట్టైం జాబ్కు అర్హుడని వాట్సాప్కి మెసేస్ వస్తుంది. ఫోన్ నంబర్లకు పంపి వారితో మాట్లాడమని చెప్పి వారితో మాట్లాడితే ఓ మోసపూరిత వెబ్సైట్ పేరు సూచించి అందులో రిజిస్టర్ కావాలని చెబుతారు. అమాయకులైన వారు వారి వివరాలు అందులో పొందుపరచగానే ఒక ప్రొడక్ట్ను పెట్టుబడి పెట్టి ప్రమోట్ చేయమని అది ఆన్లైన్లో ఎక్కువ మంది కస్టమర్లను చేస్తే వారు ప్రొడక్ట్ కొంటారంటూ నమ్మిస్తారు. మీకు పెట్టుబడి డబ్బులతో పాటు కమీషన్ వస్తుందని ఆశ చూపిస్తారు. యూపీఐ ఐడీలను పంపి బాధితుల నుంచి పేటీఎం, గూగుల్ పే ద్వారా పెద్ద మొత్తంలో నగదును ట్రాన్స్ ఫర్ చేయించుకుంటారు. వారు చెప్పిన టాస్క్లు అన్ని కంప్లీట్ అయిన తరువాత కూడా చెప్పిన అమౌంట్ పంపకుండా మోసం చేస్తారు. పలుమార్లు ఫోన్ చేసినా సైబర్ నేరగాళ్లు మోసం చేస్తారు. పలు మార్లు ఫోన్ చేసినా సైబర్ నేరగాళ్లు స్పందించరు. అమాయకులను బురిడీ కొట్టిస్తూ రూ.లక్షలకు లక్షలు దోచేస్తారు. ఇదే తరహాలో యూట్యూబ్లో యాడ్ ప్రమోషన్ ఉద్యోగం పేరిట ఘరానా మోసాలకు తెగబడుతున్నారని ఎస్పీ సూచించారు.



# వైభవంగా కనక దుర్గమ్మ అమ్మవారికి విశేష పూజలు

## మామిడి పండ్లతో దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక అలంకారం

బద్వేలు అర్బన్, మే 19 ప్రభాతవార్త :

పట్టణంలోని సబ్ జైలు ప్రాంగణంలో వెలసిన శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి అమవాశ్య శుక్రవారం సందర్భంగా తెల్లవారుజామునే సబ్ జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, దర్శి సుబ్బరాజా, వడ్లపూటి నాగభూషణంతో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర య్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కనక దుర్గమ్మ అమ్మవారికి తెల్లవారుజాము నుండే ప్రీతికరమైన పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. అనంతరం కనక దుర్గమ్మ అమ్మవారికి వివిధ రకాల మామిడి పండ్లతో చేపట్టిన అలంకారం పలువురిని ఆకట్టుకుంది. అనంతరం సామూహిక సహస్రనామ కుంకుమార్చన వెయ్యి నామాలతో నిర్వహించారు. పలువురు మహిళలు భక్తి శ్రద్ధలతో పలు ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారికి కాయా, కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకు నేందుకు విచ్చేసిన భక్తులకు ఆవోపా, ఆవోపా మహిళా విభాగం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. మజ్జిగ వితరణకు మేడా సునీల్ కుమార, సతీమణి శ్వేత కుటుంబ సభ్యుల సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, ఆవోపా మహిళా విభాగం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పుల్లంపేట మండలంలో వన్యప్రాణులకు ముప్పు

పుల్లంపేట, మే 19 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో వన్యప్రాణులకు ముప్పు ఏర్పడింది. అటవీప్రాంతంలో ఉన్న వన్య ప్రాణులు గ్రామీణ ప్రాంతాల వైపు రావడంతో వాటి ప్రాణాలకు పూర్తిస్థాయిలో ముప్పు ఏర్పడింది. అసలే వేసవి కావడంతో అటవీ ప్రాంతంలో నీరులేక జనసంచార ప్రాంతాల వైపు ఉన్న పొలాల్లోకి వన య్యప్రాణులు ప్రవేశించాయి. మండలంలో చాలా గ్రామాల్లో వన్యప్రాణులు మామిడితోటల్లో, ఇతర ఉద్యానవనాల్లోను స్థావరాలను ఏర్పాటు చేసుకుని ఇక్కడే తిరుగుతూ అవి సంచరిస్తుంటాయి. అయితే రైతులు పంట పొలాలను కాపాడుకోవడానికి రాత్రి సమయాల్లో విద్యుత్తు కంచెలను ఏర్పాటు చేసుకొని వాటికి విద్యుత్తు సరఫరా అవుతుండడంతో విద్యుత్తు కంచెలను తగిన వన్య ప్రాణులు ప్రాణాలను కోల్పోతున్నాయి. వత్తలూరు, అనాసముద్రం, బావికాడపల్లె తదితర ప్రాంతాల్లో అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉన్న గ్రామాలను దాటుకొని ఇతర ప్రాంతాల్లోకి వన్యప్రాణులు రావడంతో రాత్రి సమయాల్లో విద్యుత్తు కంచెలను తగిలి ప్రాణాలను పోగొట్టుకుంటున్నాయి. అయితే ప్రాణాలు పోగొట్టుకు ఈ వన్యప్రాణాలను బయట ప్రాంతాలకు ఆటోల్లో తరలించి తమ సమీప బంధువులు ఉన్న ప్రాంతాల్లో మాంసంగా తయారు చేసి కిలో 500 చొప్పున విక్రయిస్తున్నారని బహిరంగ సత్యం. ఇటీవల కాలంలో రాజంపేట బైపాస్రోడ్డులో పుల్లంపేట మండలం నుంచి వచ్చిన ఈ వన య్యప్రాణుల మాంసాన్ని విక్రయించడం అటవీశాఖ అధికారుల దృష్టికి కూడా వచ్చినట్లు సమాచారం. ఈ వన్యప్రాణులు అటవీ ప్రాంతాన్ని వదిలి గ్రామసీమల్లో జనసంచారం ఉన్న ప్రాంతాల్లోని ఉద్యానతోటల్లో ప్రవేశించడానికి అటవీ ప్రాంతంలో తగిన సదుపాయాలు లేకపోవడమే ప్రధాన కారణమని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు అటవీ ప్రాంతంలో వాటికి కావాల్సి న మంచినీటిని కూడా అందించలేని దుస్థితిలో సంబంధితశాఖ అధికారులు ఉన్నారంటే ఆశాఖలో వారు ఎంతమాత్రం పనిచేస్తున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చునని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండి అటవీశాఖలో పనిచేయాల్సి న ఆశాఖ వారు పట్టణాల్లో నివాసం ఉంటూ ఏదోక వంకతో గ్రామీణ ప్రాంతాల్లో నివాసాలు లేవనే సాకు చూపించి వారికి కేటాయించిన గ్రామాల్లో ఉండకుండా పట్టణాల్లో ఉండడం వల్ల అటవీశాఖలో ఇలాంటి సంఘటనలు కోకొల్లలుగా చోటు చేసుకొంటున్నాయని పలువురు గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. పర్యవేక్షించాల్సి న ఉన్నతాధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడం వల్ల కిందిస్థాయిలో పనిచేయాల్సి న సిబ్బంది ఇష్టానుసారంగా అటవీశాఖలో వ్యవహరిస్తుండడం వల్ల వన్య ప్రాణులకు తీవ్రంగా ముప్పు వాటిల్లుతుందనేది పలురువు పేర్కొంటున్నారు. మండలంలో ఎక్కడా చూసినా తమ పొలాలకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయడం వల్ల ప్రతిరోజు ఏదోకచోట ఈ వన్యప్రాణులు ప్రాణాలను పోగొట్టుంటున్నాయనేది వాస్తవం. వీటన్నింటిపైన సంబంధిత అధికారులు దృష్టి పెట్టి వన్య ప్రాణుల ప్రాణాలకు ముప్పువాటిల్లకుండా ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు అటవీ ప్రాంతలో వాటికి కావాల్సి న సదుపాయాలను ఏర్పాటు చేసి గ్రామీణ జనావాసాల ప్రాంతాల వైపు వన్యప్రాణులు రాకుండా చూడాల్సి న బాధ్యత సంబంధిత శాఖ అధికారులపైన ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ఏ మేరకు వారు కేటాయించిన ప్రాంతాల్లో ఉంటూ ప్రభుత్వం నిర్ధేశించిన మేరకు వన్యప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఏవిధమైన చర్యలు తీసుకుంటారో మరి చూడాల్సి ఉంది. ప్రాణాలు లేని చెట్లను నరికినా ఎలాంటి చలనం లేని ఆశాఖ ప్రాణాలు ఉన్న జంతువులను కూడా అన్యాయంగా ప్రాణాలను పోగొట్టుకొంటుంటే వాటిని కాపాడాల్సి న బాధ్యత వారిపై ఉందో లేదో ఓసారి వాళ్లే మననం చేసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని మండలంలోని ప్రజలు పేర్కొంటున్నారు.

# ఇంజనీరింగ్ శాఖలలో చేపట్టి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి : కలెక్టర్

రాయచోటి, మే 19, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా పరిధిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఏపీ ఎస్పీడీసీఎల్, ట్రాన్స్కో తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పూర్వపు జిల్లాలైన కడప మరియు చిత్తూరులలో ఆయా ఇంజనీరింగ్ శాఖల ద్వారా అన్నమయ్య జిల్లా పరిధిలో చేపట్టిన పనులలో నిర్దిష్ట కాల పరిమితిలో లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ విద్యుత్ ఇరిగేషన్ శాఖల ద్వారా అన్నమయ్య జిల్లా పరిధిలో ప్రతిపాదించిన పనులు, అనుమతులు మంజూరైన పనులు, పూర్తి చేసిన పనులు పెండింగ్ పనులు, ఇంకనూ పెండింగ్ ఉండడానికి గల కారణాలపై ఆయా శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి చేసిన పనులకు ఎంత మేర బిల్స్ చెల్లింపులు జరిగాయి, ఇంకను చెల్లించాల్సిన బిల్స్ ఎన్ని తదితర వివరాలపై ఆరా తీశారు. పూర్తి చేసిన పనులకు ఎప్పటికప్పుడు బిల్స్ అప్లోడ్ చేయాలని చెప్పారు. తదుపరి సమావేశం నిర్వహించేలోగా వందశాతం బిల్స్ అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం కొరకు సేకరించిన భూములకు సంబంధించిన నిర్వాసితులకు పరిహారం త్వరితగతిన చెల్లించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎన్హెచ్ 440, ఎన్హెచ్ 42 జాతీయ రహదారుల భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు అంశంపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాయచోటి-వేంపల్లి ఎన్హెచ్-440 కొరకు 50 ఎకరాలు, ములకల చెరువు- మదనపల్లి ఎన్హెచ్-42 కొరకు 45 ఎకరాలు భూసేకరణ జరగాల్సి ఉందన్నారు. ఈ మేరకు సేకరించిన భూములకు సంబంధించి నిర్వాసితులకు ఈ నెలాఖరులోగా పరిహారాన్ని త్వరితగతిన చెల్లించాలన్నారు. ఎన్హెచ్ 440, ఎన్హెచ్ 42 లలో ఎంత భూసేకరణ జరిగింది, ఇంకెంత చేయాలి, భూ సేకరణలో ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం, భూమి కోల్పోయిన వారికి ఇప్పటివరకు అందజేసిన పరిహారం, ఇంకను అందజేయాల్సిన పరిహారం తదితరాలపై కలెక్టర్ సమీక్షించి తగు దిశా నిర్దేశం చేశారు.

# గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించేందుకు అన్నమాచార్య విద్యాసంస్థలు : ఎఐటిఎస్ అధినేత చొప్పా గంగిరెడ్డి

రాజంపేట అర్బన్, మే 19 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే ఉన్నత లక్ష్యంతోనే అన్నమాచార్య విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో సంతృప్తిగా సేవలు అందిస్తున్నట్లు అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతిలో అగ్రశ్రీ సంస్థ ద్వారా శుక్రవారం 'విద్యా శిరోమణి' అవార్డును గంగిరెడ్డి అందుకొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యారంగానికి సేవ చేస్తున్నవారికి అందించే ఈ ప్రతిష్టాత్మక అవార్డును తనకు ఇవ్వడం పట్ల గంగిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. 1990లో రాజంపేట ఆ తర్వాత తిరుపతి, హైదరాబాదు, కడపలలో ఇంజనీరింగ్ కళా శాలలతో పాటు సాంకేతిక విద్య అందించే కోర్సులను అందుబాటులోకి తీసుకు రావడం ద్వారా గ్రామీణ విద్యార్థులను ఉన్నత విద్యకు చేరువ చేయగలి గామన్నారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించాలంటే పొరుగు రాష్ట్రాలకు వెళ్లే పరిస్థితిని నివారించి ఇంజనీరింగ్ విద్యను గ్రామీణులతో అందించి వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం గర్వకారణంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చొప్పా గంగిరెడ్డి విద్యా శిరోమణి అవార్డు దక్కినందుకు ఎఐటిఎస్ ఛైర్మన్ డాక్టర్ సి.రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఇడి చొప్పా అభిషేక్రెడ్డి, ఇతర ప్రిన్సిపాళ్లు సంతోషం వ్యక్తం చేశారు.



విద్యా శిరోమణి అవార్డు అందు కొంటున్న చొప్పా గంగిరెడ్డి

# సీక్రెట్ కోడ్ ఉంటేనే లైసెన్స్

## - మామూళ్ల మత్తులో మదనపల్లె రవాణా శాఖ అధికారులు

బి.కొత్తకోట, మే 19, ప్రభాతవార్త:

అనుమతికి మించి అధిక సంఖ్యలో ప్రయాణికులను తరలిస్తున్న వాహనాలను ప్రయాణికుల తరలింపునకు అనుమతులు లేని 407 తదితర గూడ్స్ వాహనాలలో ప్రయాణికులను తరలిస్తున్న రవాణా శాఖాధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో పలు చోట్ల ప్రమాదాలకు కారణం అవుతున్నారని మదనపల్లె రవాణా శాఖ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతే కాకుండా లైసెన్సులు మంజూరులో కూడా మదనపల్లె రవాణా శాఖాధికారులు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మదనపల్లి, తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయి. అయితే వాహనాలలో నిర్ణీత సంఖ్య కంటే ప్రయాణికులను ఆటోలలోనూ, గూడ్స్ వాహనాలలోనూ ప్రయాణికులను ఎక్కించుకోవడం ప్రమాదాలకు కారణం అవుతుందని పలు ప్రమాదాలు సూచిస్తున్నాయి. ద్విచక్ర వాహనాల్లో వెళ్తూ ప్రమాదాలకు గురికావడం సర్వ సాధారణంగా కనిపిస్తుంది. అయితే రోడ్లపై వాహనాల, ప్రయాణికుల సంఖ్య తదితర విషయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి న రవాణాశాఖ అధికారులు ఏమమాత్రం పట్టించుకోకపోవడంతోనే ప్రమాదాలు జరగడానికి మూల కారణమవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. రవాణాశాఖాధికారులు కార్యాలయాలు వదిలి బయటకు రాకపోవడం వచ్చిన మామూళ్లు పుచ్చుకొని వెను తిరగడంతో ప్రైవేటు వాహనదారులు ఇష్టానుసారంగా ప్రయాణికులను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఆర్టీసీ ఆదాయం సైతం ప్రైవేటు వాహనాల వలన భారీగా నష్టం వాటిల్లుతోంది. వీటిని కట్టడి చేయాల్సి న రవాణాశాఖాధికారులు గుట్టు చప్పుడు కాకుండా 15 రోజులకు లేదా నెలకు ఒక మారు ఏదో ఒక మార్గంలో వెళ్లి మామూలు దండుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. గతంలో రవాణా శాఖ అధికారులు ప్రధాన మార్గాలలో విస్తృతంగా పర్యటిస్తూ లైసెన్సు లేని వాహనాలను నిందిత సంఖ్య కంటే ఎక్కువ మందితో వెళ్తున్న వాహనాలను పట్టుకొని కేసులు నమోదు చేసి జరిమానాలు విధించే వారు. అయితే ఇటీవల అందుకు విరుద్ధంగా ప్రైవేటు వాహనాలతో రవాణాశాఖాధికారులు కుమ్మక్కై సొంత ఆదాయంపై దృష్టి సారిస్తూ ఉండడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మదనపల్లి ఆర్టీవో కార్యాలయంలో లైసెన్సు కోసం వెళ్లే వారికి డ్రైవింగ్ వచ్చా లేదా అన్న దాని కంటే కూడా వారు నియమించుకున్న ఏజెంట్ల ద్వారా సీక్రెట్ కోడ్ నెంబర్ వచ్చిందా లేదా అని చూసుకొని లైసెన్సులు మంజూరు చేస్తున్నారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఎవరైతే ఆ సీక్రెట్ ఏజెంట్ల వద్దకు వెళ్లి మామూళ్లు ముట్ట చెప్పి కోడ్ నెంబరు రవాణా శాఖ కార్యాలయంలో ఇస్తారో వారికి తక్షణం లైసెన్సులు మంజూరు చేస్తున్నట్లు వినపడుతోంది.

నిజాయితీగా ఏళ్ల తరబడి మంచి నైపుణ్యత గల డ్రైవింగ్ కలిగి ఉన్నా అధికారులు ముందు చక్కగా వాహనాలు నడిపినా సీక్రెట్ కోడ్ నెంబరు లేకపోతే లైసెన్సులు మంజూరు చేయకుండా తప్పి పంపుతున్నారని నిజాయితీ గల బాధిత డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రవానా శాఖ ఉన్నతా ధికారులు మదనపల్లి ఆర్టీవో కార్యాలయంలో జరుగుతున్న తంతును రవాణాశాఖాధికారల పనితీరును తనిఖీ చేస్తే మరి న్ని విషయాలు వెలుగు చూస్తాయని పలువురు చెబుతు న్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని పలువురు చెబుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ ప్రైవేటు వారితో కుమ్మక్కై ఆర్టీసీకే నష్టాన్ని కలిగిస్తూ నింపుకుంటున్న మదనపల్లి రవాణాశాఖాధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అన్నదమ్ముల ఆస్థి తగాదాలతో

## మనస్థాపంతో దంపతులు ఆత్మహత్య



మృతి చెందిన నరసింహులునాయుడు, వెంకటసుబ్బమ్మ

మదనపల్లెక్రైం, మే 19 ప్రభాతవార్త:

ఆస్థి విషయమై అన్నదమ్ముల తగాదాల వల్ల మనస్థాపం చెంది వృద్ధదంపతులు ఆత్మహత్య చేసుకొన్న సంఘటన మదనపల్లెలో జరిగింది. ఆస్థి విషయమై తమ్ముడు పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశాడన్న నెపంతో వృద్ధ దంపతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. తంబళ్ళపల్లె మండలం మురుసుపల్లె బురుజుగ్రామానికి చెందిన నరసింహులు(70)భార్య వెంకటసుబ్బమ్మ(60) కొంతకాలం క్రితం మదనపల్లెకు వచ్చి అనపగుట్టలో ఉంటూ చిల్లర అంగడి నిర్వాహిస్తున్నారు. వీరికి వెంకటరమణ, గోపాల్, లలిత పిల్లలు కలరు. వీరు చేనేత కార్మికులుగా పనిచేస్తున్నారు. నరసింహులునాయుడు తమ్ముడు అప్పళ్ళ స్వగ్రామంలో ఉంటూ వ్యవసాయం చేస్తాడు. ఆస్థి విషయమై అన్నదుమ్మల మధ్య విబేధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అప్పళ్ళ తన సోదరుడు తనకు ఆస్థి రానివ్వలేదని తంబళ్ళపల్లె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయాన్ని తెలుసుకొని మనస్థాపానికి గురైన నరసింహులనాయుడు అతని భార్య వెంకటసుబ్బమ్మలు గురువారం రాత్రి ఇంటిలోనే పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. వీరిని కుటుంబసభ్యులు గుర్తించి మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మొదట వెంకటసుబ్బమ్మ మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్సలు పొందతూ కొంతసేపటికి నరసింహులునాయుఉ మృత్యువాత పడ్డారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. రెండవ పట్టణ పోలీసులకు విచారణ చేస్తున్నారు.

## మీడియా హక్కులు హరిస్తున్న వైసీపీ

కడప వైద్యవిభాగం, మే 19, ప్రభాతవార్త:



మీడియా హక్కులను వైసీపీ ప్రభుత్వం హరిస్తోందని తెదేపా సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి నజీర్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ అవినాష్‌రెడ్డి ఆడుతున్న డ్రామాలు కవర్ చేస్తున్న ఏబీఎన్, హెచ్ఎంటీవీ ప్రతినిధులపై దాడిని ఖండిస్తున్నామన్నారు. వారిపై అవినాష్‌రెడ్డి గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని వారిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దుర్మార్గాలను మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో పెద్దాయన ఉస్మాన్‌ఖాన్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెల దస్తగిరి, డివిజన్ ఇన్‌ఛార్జి బండి జయశేఖర్, పటాన్ దౌలత్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి అమానుషం

– వి.ఎస్.అమీర్‌బాబు, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, మే 19, ప్రభాతవార్త:



ఏబీఎన్ – ఆంధ్ర జ్యోతి సిబ్బంది వాహనంపై అవినాష్‌రెడ్డి రౌడీలు దాడి చేయడం అమానుషమని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శుక్రవారం వారు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడుతూ వివేకా హత్య కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డి హైదరాబాదులో ఆయన కాన్వాయ్‌ను చిత్రీకరిస్తున్న ఏబీఎన్ సిబ్బంది వాహనంపై దాడి చేయడం అన్యాయమన్నారు. కాన్వాయ్‌లో సీబీఐ దగ్గరకు వెళ్తున్నామని చెప్పి మార్గమధ్యలో కుంటి సాకులు చెబుతూ యూటర్న్ తీసుకొని పులివెందులకు పారిపోవడం పరిపాటిగా మారిన సంగతి ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పుడు తల్లికి గుండెపోటు అంటూ కుంటి సాకులు ఇలాంటి నీతిమాలిన పనులు చేస్తారనే అనుమానంతో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మీడియా ప్రతినిధులు అవినాష్ కాన్వాయ్ రూట్‌ను చిత్రీకరించే ప్రయత్నం చేసిందన్నారు. దీంతో అవినాష్ అల్లరిమూకలు, పులివెందుల రౌడీలు ఆంధ్రజ్యోతి వాహనంపై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సీఎస్ నాసర్ అలీ పాల్గొన్నారు.

## అధికార పార్టీ కోతలు మోతలేనా? : భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, మే 19, ప్రభాతవార్త:



అధికార పార్టీ వైసీపీ కరెంటు కోతలు, ఛార్జీల మోతలేనా అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ థర్మల్ పవర్ స్టేషన్‌లో సామర్థ్యానికి తగ్గట్టుగా విద్యుత్తు ఉత్పత్తి చేయడం లేదన్నారు. సోలార్ విండ్ పవర్‌లను పూర్తిగా పడకేశారు. ప్లాంట్లు బ్రేక్ డౌన్‌కు కారణాలు అనేకం ఉన్నాయన్నారు. ఎంటీపీఎస్‌లో బ్రేకౌడౌన్ కారణంగా ఆరు యూనిట్లలో విద్యుత్తు సరఫరా నిలిచి పోయిందన్నారు. కేవలం ఒక్క యూనిట్‌లో మాత్రమే ప్రస్తుతం ఉత్పత్తి జరుగు తున్నదన్నారు. మొత్తం 1760 మెగా వాట్లకు గాను ప్రస్తుతం కేవలం 500 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి జరుగుతున్నదని, ప్రతి సమ్మర్ సీజన్‌లో సాంకేతిక కారణాలు చెప్పడం జగన్ చేతకానితనానికి నిదర్శనమన్నారు. కమీషన్ల కోసం తన బినామీ కంపెనీలైన షిరిడీ సాయి, హిందూజాలకు దోచిపెడుతూ విద్యుత్తు రంగాన్ని సర్వనాశనం చేస్తున్నాడన్నారు. నాసిరకం పరికరాల వల్లే థర్మల్ ప్లాంట్లలో విద్యుత్తు బ్రేక్‌డౌన్లు, సాంకేతిక లోపాలు అధికంగా ఉన్నాయని వెంటనే సవ రించి విద్యుత్తు కోతలు లేకుండా చూడాలన్నారు. పెంచిన విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పొన్నతోట శీను, మైనార్టీ అధికార ప్రతినిధి మహ్మద్ రఫీ, పాపిరెడ్డి, సుబ్బరాజు, చంద్ర శేఖర్‌రెడ్డి, గిరి, నాగేంద్ర, బడా బచ్చా పాల్గొన్నారు.

## శ్రీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో పూజలు

పెద్ద తిప్ప సముద్రం మే 19, ప్రభాతవార్త



శివలింగమునకు శుక్ర వారం అమావాస్య పురస్కరించుకొని చింతామణి తాలూకా దిగువుకోట వెలసిన విశ్వేశ్వర స్వామి ఆలయంలో సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో వైభవంగా హెూమములు .పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం నుంచి వేద పండితులచే భక్తుల సమక్షంలో మొదట గోమాతను పూజలు నిర్వహించిన తర్వాత శివలింగమునకు పంచామృతాభిషేకం. ఏకదశ వార రుద్రాభిషేకం. గణపతి హెూమము రుద్ర హెూమం. పూర్ణాహుతి. మహా మంగళహారతి కార్యక్రమాల అనంతరం ఈ సందర్భంగా ఆలయానికి చేరిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదా వితరణ ఏర్పాట్లు నిర్వహించామని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయంలో ఎంతో వైభవంగా జరిగిన కార్యక్రమానికి పిటిఎం శివాలయం నిర్వాహకులు సనగరం పట్టాభి రామయ్య. బి. కొత్తకోట పట్టణా నికి చెందిన ఆకుల మల్లికార్జున. కైవారం గ్రామానికి చెందిన కే. ఎం .శ్రీనివాసులు వారి సహాయ సహకారాలతో నిర్వహిస్తు న్నట్లు వారు తెలిపారు. వైభ వంగా జరిగిన పూజల కార్యక్రమాలకు స్థానిక గ్రామ భక్తులతో పాటు చుట్టుపక్కల ప్రాంతవాసులు అధిక సంఖ్యలో శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి తరలి వచ్చారని సనగరం పట్టాభిరామయ్య తెలిపారు.

## ముఖ్యమంత్రి బీద పలుకులకు సిగ్గేస్తోంది

జనసేన పార్టీ గంగారపు రాందాస్‌చౌదరి

మదనపల్లె. మే 19 ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బీదపలుకులు పలుకుతుంటే సిగ్గేస్తోం దంటూ జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి అన్నారు. శుక్ర వారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్య మంత్రి రాష్ట్రంలో ఆరోగ్య శ్రీపథకానికి ఇవ్వాల్సి న బకాయిలు దాదాపు వెయ్యికోట్లుపైగా చెల్లించకుండా దాటవేస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను అందించలేమని చెప్పడం ఎంతవరకు సభబకుగా ఉందో ఆయనకే వదిలివేస్తున్నామన్నారు. పేదలపై ఎంతచిత్తశుద్ది కలిగి ఉన్నారో అర్థమవుతోందన్నారు. కోట్లానుకోట్లకు అధిపతిగా పిలవబడే జగన్, అనేక సంస్థలు నడుపుతున్న ఆయన మాత్రం పేదవాడు. పవన్‌కళ్యాణ్ మాత్రం చంద్రబాబుకు దత్తపుత్రుడు అని జగన్ చెప్పడం సమజసంగా లేదన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగాల నాయకులు అడపా సురేంద్ర, జనార్ధన్, రెడ్డమ్మ, సనావుల్లా, బాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 24న ఊటికి సమ్మర్ స్పెషల్ బస్సు

మదనపల్లె. మే 19 ప్రభాతవార్త:

మేసవి సెలవులను పురష్కరించుకొని ఈనెల 24న స్పెషల్ బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. 24న రాత్రి మదనపల్లె నుంచి బయలుదేరు తుందన్నారు. 25న ఊటిలో బసచేసి ముఖ్యమైన ప్రదేశాలను చూపించుకొని 26న కూనూర్ హిల్‌స్టేషన్, మెట్టపాలెం, కొయంబత్తూరు, ఈశాటెంపుల్; ఫలణి సుబ్రమణ్యస్వామి ఆలయ దర్శనం చేయించి, 27న ఉదయం మదనపల్లెకు చేరుతుందన్నారు. వివరాలకు 7382875034ను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి

మైదుకూరు మే 19, ప్రభాతవార్త



దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తొట్టతొలి ప్రతి పక్షనేత కమ్యూనిస్టు గాంధీ బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలు సిపిఎం మైదుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మైదుకూరులోని సుందరయ్య నగర్‌లో నిర్వహించారు, సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు,అనంతరం మాట్లాడుతూ నిరంతరం పేదలకోసం వారి హక్కుల కోసం జీవితాంతం నిర్విరామంగా కృషి చేసిన మహామనీషి సుందరయ్యని కొనియాడారు,నాటికి నేటికి పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లినఒకే ఒక్క నిరాడం బర ప్రజానాయకులు సుందరయ్యని తెలిపారు. ప్రజా ఉద్యమం కోసం బిడ్డలను సైతం వద్దనుకొని కడ వరకు నిలబడ్డారని, దేశంలో కూలీల కోసం మొట్టమొదట సంఘం ఏర్పాటు చేశాడని తెలిపారు, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనిపోరాటం నాజన్మ హక్కని ఎలుగెత్తి చాటాడని రజాకార్ల నుండి స్వాధీనం చేసుకుని పేదలకు పంచాడని కొనియాడారు, జీవితమంతా తాను నమ్మిన మార్క్సిస్టు సిద్ధాంతం కోసం పని చేశాడని, అన్నారు, సుందరయ్య కలలు గన్న గ్రామ స్వారాజ్యం కోసం మనందరం కృషి చేయాలని కార్యకర్తలను కోరారు, కార్యక్రమంలో ఇమామ్ ,లక్ష్మి దేవి,పోలయ్య, బిబి, మున్ని, కళావతి , హుస్సేన్ బి పాల్గొన్నారు,

## ఇదేంఖర్మ కార్యక్రమంలో సేకరించిన అభిప్రాయాలు

మదనపల్లె. మే 19 ప్రభాతవార్త:



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్య క్రమంలో భాగంగా ప్రజాభి ప్రాయ సేకరణలు, నమూనాలు మదనపల్లె నియోజకవర్గ కార్యాలయం నుంచి రాజం పేట కార్యాలాయినిక జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రారంభం కార్యక్రమాన్ని మాజీఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో దేవరింటి శ్రీనివాసులు, దొమ్మలపాటి యశస్విరాజ్, మేకల రెడ్డిశేఖర్, మునిరాజ, కొండ్రెడ్డి పాల్గొన్నారు.

## మలేషియాలో మదనపల్లె యూత్ కరాటే విద్యార్థుల ప్రతిభ

మదనపల్లె. మే 19 ప్రభాతవార్త:



మదనపల్లె యూత్ కరాటే విద్యార్థులు మలేషియాలో తన ప్రతిభను చాటి మూడు బంగారు పథకాలు సాధించడంపై సిఐ మురళీ క్రిష్ణ, డాక్టర్ పాల్ రవి కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరాటే విద్య అవసరమని చదువుతో పాటు విద్యార్థులకు కరాటే ఎంతో ముఖ్య మన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మలేషియాలో జరిగిన 19వ చాంపియన్ షిప్ పోటీల్లో విద్యార్థులు సత్తాచాటి బంగారు పథకాలు సాదించారని ఏఆర్ సురేష్, టీం మేనేజర్ మణి సాయి తెలిపారు. గత 35ఏళ్ళగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కరాటేలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున పాల్గొని పోటీల్లో గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రామ్మూర్తి, జి.క్రిష్ణమూర్తి, వికలాంగుల సంఘం నాయకులు మౌళాలి, కరాటే రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన కార్యశాల

కడప మే 19, ప్రభాతవార్త



కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ బోర్డ్, కేంద్ర ప్రభుత్వ సంస్థ న్యూఢిల్లీ వారి సౌజన్యంతో ఈ నెల 15-19వ తేదీ వరకూ "ప్రెసిషన్ అగ్రికల్చర్ రిమోట్ సెన్సింగ్ అండ్ డ్రోన్ టెక్నాలజీ సస్టైనబుల్ క్రాప్ ప్రొడక్షన్" అనే అంశంపై నేటితో ఈ కార్యశాల విజయంగా ముగిసింది. ఈ కార్యశాలలో రాయలసీమ నుండి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి అధ్యాపకుల పాల్గొని నేడు వ్యవసాయ రంగంలో ఆధు నిక డ్రోన్ టెక్నాలజీ,- ప్రోగ్రామింగ్ ప్రెసిషన్ అగ్రికల్చర్ మొదలగు అంశాలలో సందేహాలను నివృత్తి చేసుకున్నారు ఈ కార్య శాల నిర్వహించటం పట్ల కళాశాల వైస్ చైర్మన్ శ్రీ కందుల మదన్మోహన్ రెడ్డి , కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రదానాచర్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి ప్రేమ్ కుమార్, ఈసీఈ విభాగాధి పతులు డాక్టర్ జీ హేమలత, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ ఎమ్. వెంకట నారాయణ, సమన్వయకర్త డాక్టర్ అరుణ్ కుమార్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో విత్తన కాయలు అందించండి

– అగ్రికల్చర్ జేడీ ఉమామహేశ్వరి

లక్కిరెడ్డిపల్లె, మే 19, ప్రభాతవార్త:



ఈ ఖరీఫ్ రైతులకు సకాలంలో విత్తన కాయలు అందించాలని అగ్రికల్చర్ జేడీ ఉమా మహేశ్వరి పేర్కొ న్నారు. శుక్రవారం మండలంలోని కోలంపేట బి.ఎర్రగుడి, దప్పేపల్లె పర్వత రెడ్డిగారిపల్లి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్బీకేలోని రికార్డులు, విత్తన కాయలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులను ఇబ్బందులు పెట్టకుండా సకాలంలో అందించాలన్నారు. అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఖరీఫ్ సాగుకు సరిపడా విత్తనాలు అందించామని ఆర్బీకేలో పని చేస్తున్న సిబ్బంది ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా రైతులకు సక్రమంగా అందించాలన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు అందించకుండా అక్రమాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు ఎరువులు, విత్తన కాయలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ వద్ద చలివేంద్రం

దువ్వూరు, మే 19, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరు పోలీసు స్టేషన్ వద్ద ప్రజల దాహార్తి తీర్చేం దుకు ఎస్పీ ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మైదుకూరు రూరల్ సీఐ నరేంద్ర రెడ్డి, ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లా డుతూ జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు మైదుకూరు సబ్ డివిజన్‌లోని అన్ని పోలీసు స్టేషన్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దువ్వూరులో కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు నీరు అందు బాటులో ఉంటుందని ఎక్కువ మంది ఈ దారిలో రాకపోకలు సాగిస్తున్నా రని వారి కోసం చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారం తథ్యం

– మండల టీడీపీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి

సిద్దవటం, మే 19, ప్రభాతవార్త:



తెదేపాకు వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తామని రాజం పేట ఎమ్మెల్యే మల్లికార్జున రెడ్డి అనడం నిజమేనని ఆయన అమాయకత్వానికి బాధపడాలో, నవ్వాలో అర్థం కావడం లేదని సిద్దవటం మండల టీడీపీ అధ్య క్షులు శనివారపు మోహన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి ఈ సారి ఎన్నికల్లో తెదేపా ప్రతిపక్ష స్థానం నుంచి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. పాపం అదే విషయం వైకాపాకు చెందిన రాజంపేట ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డికి కూడా బాగం అర్థం అయిందని ఆయన పేర్కొన్నారు. గతంలో మీరు తెదేపా నుంచి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.850 కోట్లకు పైగా చంద్రబాబునాయుడు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించి మీకు ప్రభుత్వ విప్ హోదా కల్పించి మీ తండ్రి రామకృష్ణారెడ్డి టీటీడీ బోర్డు సభ్యునిగా అవకాశం ఇవ్వడం ద్వారా చంద్రబాబునాయుడు నాయ కత్వంలోని తెదేపా మీకు ఉన్నతమైన స్థానం కల్పించడం జరిగిందని మీరే స్వయానా చాలా సందర్భాల్లో కార్యకర్తల సమావేశాల్లో చెప్పడం జరిగిందని మరి ఈ వైకాపా ప్రభుత్వంలో మీరు నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని కోట్లు తీసుకు వచ్చారో కూడా ప్రజలకు చెప్పాలని మనవి చేస్తున్నామన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమని మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజలపై కుక్కల దాడి..

దువ్వూరు, మే 19, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దు వ్వూరులో కుక్కల బెడద అధికమైంది. శుక్రవారం దువ్వూరులోని దర్గా వీధిలో సుమారు నలుగురిని కుక్కలు కరవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కలు గుంపులుగా చేరి వచ్చే వారిపై, వృద్దులపై దాడి చేస్తున్నాయి. శుక్రవారం ఇద్దరు మహిళలు, ఇద్దరు వృద్దుడిపై దాడి చేయడంతో వారు గాయ పడ్డారు. గతంలో కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో పంచాయతీ వారు పట్టి ఇతర ప్రాంతాలకు తరలించారు. అయితే మళ్లీ ఎక్కువయ్యాయని దాడులు చేస్తు న్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కానగూడూరులో పెద్దమ్మ, చిన్నమ్మ తల్లుల దేవర

దువ్వూరు, మే 19, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో శనివారం నుంచి 3 రోజుల పాటు పెద్దమ్మ, చిన్నమ్మ తల్లి దేవర ఉత్స వాలు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం అమ్మ వారికి చల్ల కూడు ఎత్తుట, సాయంత్రం పెద్దమ్మ, చిన్నతల్లులకు కుడి నిర్మించుట అనంతరం కాళికా విచిత్ర విశేషధారణ ప్రదర్శనలుంటాయన్నారు. పెద్దమ్మ కథలు కూడా వినిపిస్తారన్నారు. ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారని అనంతరం మహిళలతో కోలాటాలు జరుగుతాయన్నారు. సోమ వారం పెద్దమ్మ, చిన్నమ్మల దేవర సందర్భంగా ఎద్దులకు బండలాగుడు పోటీలు ఉంటాయని గెలుపొందిన వాటికి వరుసగా రూ.50,రూ.40, రూ.30, రూ.20, రూ.10 వేలు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్స వాల్లో భక్తులు పాల్గొనాలని గ్రామ పెద్దలు తెలిపారు.

## ఉన్నత ఆశయంతో పనిచేయండి

ఉప మండలాధ్యక్షుడు ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు రూరల్, మే 19 ప్రభాతవార్త



రాష్ట్రంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మానస పుత్రికలైన గ్రామ సచివాలయం, వాలంటీర్‌లు నిక్కచ్చిగా పనిచేసి ముఖ్యమంత్రి ఆశయా లను నెరవేర్చాలని రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని 21 పంచాయతీల్లో ఉన్న గ్రామ సచివాలయ సిబ్బందితోను, వాలంటీర్లతోను రోజు సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలిపారు. ముఖ్యంగా మండలంలో గ్రామ వాలంటీర్ల వ్యవస్థ అద్భుతంగా పని చేసి ముఖ్యమంత్రి ఆశయాలను నెరవేర్చాలని సచివాలయ వ్యవస్థలోని సిబ్బంది ప్రజా సమస్యలపై స్పందించి ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. వాలంటీర్లకు త్వరలో ప్రోత్సాహక బహు మతులు ఇచ్చి వారిని ఎంతో ఉత్సాహపరుస్తున్నారని, అందుకు నిదర్శనమే ముఖ్యమంత్రి చేస్తున్న కృషి పట్ల వాలంటీర్‌లు నిరంతరం శ్రమిస్తున్నారని, వారి కష్టానికి ఫలితంగా ముఖ్యమంత్రి అవార్డులను అందజేస్తున్నారని అన్నారు. కార్య క్రమం లో ఇఒపిఆర్‌డి నాగార్జున, మాధవరంపోడు సర్పంచ్ మల్లురాజారెడ్డి, ఎస్.ఉప్పరపల్లె సర్పంచ్ ఆనాల చెంగల్‌రెడ్డి, రెండు గ్రామాలకు సంబంధించి సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, రమణారెడ్డి, బుల్లెట్ శివ, రాజారెడ్డి పాల్గొన్నారు.

## వలంటీర్‌ను విధుల నుంచి తొలగింపు

కేవి.పల్లె, మే 19 ప్రభాతవార్త:

గర్నిమిట్ట గ్రామసచివాలయం నందు మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ పోతిరెడ్డి గారిపల్లె నందు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సదరు గ్రామస్తులు వలంటీరు కె.రమేష్ పైన వ్రాత మూలకంగా పిర్యాదులు చేశారు. ఆవాలంటీరు కె.రమేష్ పైన వ్రాత మూలకంగా ఫిర్యాదులు చేశారు. వలంటీర్ గడప గడప కార్యక్రమానికి హాజరు కాలేదు. దీనిపై రమేష్ వలంటీరు విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య దోరణితో వ్యవహరించడం వలన అతనిని వెంటనే విధుల నుంచి తొలగించవలసినదిగా ఎంపీడీఓ లతీఫ్‌ఖాన్‌కు ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రమేష్‌ను విదుల నుంచి తొలగిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

## ఆటో డ్రైవర్లతో డిఎస్‌పి షరీఫ్ సమావేశం

కడప క్రైం, మే 19, ప్రభాతవార్త:



కడప ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో శుక్రవారం ఆటో డ్రైవర్లతో కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, స్కూ లు పిల్లల్ని నడిపే వారు అధిక లోడుతో వెళ్లరాదని స్పష్టం చేశారు. ప్రతి ఆటోపై పీసీ నెంబర్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్, ఇతర రద్దీ ప్రాంతాల్లో ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం సేవించి ఆటోలను నడిపితే జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ సీతారామిరెడ్డి, ఎస్సైలు, సిబ్బంది, ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్‌గా కలీమ్

పీలేరు, మే 19 ప్రభాతవార్తః



నియోజకవర్గం వాల్మీకి పురానికి చెందిన వైసీపీ నాయకులు షేక్ అబ్దుల్ కలీమ్‌ను ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమి డైరెక్టరుగా నియ మిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సె క్రటరీ ఏఎండీ ఇంతియాజ్ జారీచేసిన ఉత్తర్వులను ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతులు మీదుగా వైసీపీ నాయకులు అబ్దుల్ కలీమ్‌కు అందజేశారు. మూడు దశాబ్దాలకు పైగా పాత్రికేయుడిగా పనిచేసిన కలీమ్ తండ్రి అబ్దుల జలీల్ సాహెబ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా వక్ఫ్ కమిటీ అధ్యక్షుడిగా వాల్మీకిపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గాను పదవులను అధిష్టించి జిల్లా రాజకీయాల్లో మైనారిటీ ముఖ్య నేతగా పేరొందారు. కలీమ్ గతంలో నాలుగు పర్యాయాలు జిల్లా టెలికాం సలహా సంఘం అధ్యక్షులుగా పని చేశారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డిల ప్రత్యేక చొరవతో రాజకీయ నేపథ్యంలో కలిగిన వైసీపీ నాయకుడు కలీమ్‌ను రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్‌గా నియమించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే మైనారిటీలకు సముచిత గౌరవం, ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా నియమితు డైన రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సె క్రటరీ ఇంతియాజ్‌లకు కతజ్ఞతలు తెలిపారు. ఉర్దూ అకాడమీ ద్వారా విద్యార్థులు, యువతకు కంప్యూటర్ కోర్సులలో ఉచిత శిక్షణ తదితర కార్యక్రమాలను విస్తతం చేస్తామన్నారు. మైనారిటీలకు వైసీపీ వైపు ఆకర్షించేం దుకు విస్తత ప్రచార కార్యక్రమాలను చేపడుతామన్నారు. కార్యక్రమంలో రూటా రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్‌ఖాన్, ఫయాజ్‌మౌలానా, సాదిక్, సమీ, ఉర్దూ అకాడమీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కూలింగ్ వాటర్ కాన్లు ఏర్పాటు

పీలేరు, మే 19 ప్రభాతవార్తః



స్థానిక వాసవిక్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ సంయుక్తంగా శుక్రవారం జలప్రసాదం కార్య క్రమం నిర్వహించారు. 10 ముఖ్యమైన ప్రాంతాలలో కూలింగ్ వాటర్ క్యాన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా లేబర్ అధికారి ఆనంద్ బాబు విచ్చేసి మనం చేసిన జల ప్రసాదసేవను కొనియా డారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పామిడి నాగరాజ, జిల్లా గవర్నర్ సోమిశెట్టి సురేష్‌బాబు జోన్ ఛైర్మన్ పామిడి జయచంద్ర వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్‌బాబు సెక్రెటరీ అమూరి శివఫణేష్ కోశాధికారి గోవర్ధన్ ప్రెసిడెంట్ సుబ్బరాజు, మహిధర్, శంకర్నాధ్, సుమంత్, చైతన్యకష్ణ పాల్గొన్నారు

## పీలేరు పరిసర ప్రాంతాల్లో మహాకాళి చిత్రీకరణ

పీలేరు, మే 19 ప్రభాతవార్తః



పట్టణ పరిసర ప్రాంతాల్లో మహాకాళి లఘుచిత్ర నిర్మాణం జరుగుతోంది. మంజుశ్రీ క్రియేషన్సు మన పీలేరు యూట్యూబ్ ఛానల్ సంయుక్తంగా నిర్మి స్తున్న ఈ లఘు చిత్రానికి పీఆర్ అజీజ్ భాయ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పీలేరు పట్టణంలో డైరెక్టర్ మీడియాతో మాట్లాడు తూ సమా జంలో జరుగుతున్న ఓ వాస్తవ సంఘటనను ఇతివత్తంగా తీసుకుని ప్రేక్షకులు. ప్రజలకు మంచి సందేశాన్ని ఇవ్వాలన్న సదుద్దేశ్యంతో ఈలఘు చిత్ర నిర్మాణాన్ని మొదలు పెట్టామని చెప్పారు. గత రెండు రోజులుగా ఈ చిత్రాన్ని బోడుమల్లువారిపల్లె సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కల్లూరు ప్రదేశాల్లో నిర్మిస్తున్నట్లు చెప్పారు. మంజుశ్రీ నిర్మాతగా చేపట్టిన ఈ లఘు చిత్రంలో కథానాయకుడిగా మంజుశ్రీ ఇతర తారాగణంలో ఆల్‌దిబెస్టు, ఖాదర్‌బాషా, బాబ్జాన్, సిబ్బాలవిజయ్, గాయత్రి, మహేష్, యోగేష్, విలన్ శివ ఉన్నారు.

## చిన్నారులలో సృజనాత్మకత అవసరం

పీలేరు, మే 19 ప్రభాతవార్తః



సజనాత్మకత ఎంతో అవసరం అవుతుందని గ్రంథాలయ వారోత్స వాల సందర్భంగా పీలేరు గ్రంథాలయ అధికారి అమర్నాధ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ప్రతి ఏడాది గ్రంథాలయ వారోత్స వాలు జరుగుతున్నాయని ఈనేపథ్యంలో చిన్నారులకు వేసవి శిబిరాలు గ్రంథాలయాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన తెలిపారు. వేసవి సెలవులు వచ్చాయి అంటే పిల్లలు చదువుపై శ్రద్ధ తగ్గి ంచుకోవడమే కాకుండా ఆటల విడుపులలో వారు కొనసాగుతుంటారు. ఈ తరుణంలో గ్రంథాలయాలు వేసవి శిక్షణ శిబిరాలుతో వారు సజనాత్మక బీజం పోసినట్టు అవుతుందని ఆయన తెలిపారు. ఈనెల 8వ తేదీ నుంచి గ్రంథాలయ వారోత్స వాలు జూన్ 11వ తేదీ వరకు జరుగుతాయన్నారు. పీలేరులో ప్రస్తుతం చిన్నారులకు డ్రాయింగ్, చెస్, క్యారమ్స్ సంగీతం, శాస్త్రీయ నత్యం, కబాడీ కథలు రాయడం చెప్పడం వంటి అనేక అంశాల్లో ఆయా రంగాలలో నిష్ణాతులైన వారితో శిక్షణ ఇప్పిస్తున్నా మన్నారు. రోజు ఉదయం 8 గంటల నుంచి 12 వరకు సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు శిక్షణ శిబిరం ఉంటుందన్నారు. విద్యార్థుల సంపూర్ణ వికాస అభివద్ధి కోసం విద్యార్థులు తల్లిదండ్రులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.


ఆర్.ఓ.సి.నెం.1394/ E1/2020 తేది: 19.05.2023

**మదనపల్లె పురపాలక సంఘము**

ఈ-ప్రొక్యూర్మెంటు షార్ట్ టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా Re-టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ.నెం | Funds | Tender ID Nos | పనుల సంఖ్య | పని అంచనాల మొత్తము (ECV) |
|---|---|---|---|---|
| 1 | APMDC | 622509,622524,622531,622534 | 4 | 130.61 లక్షలు |
| 2 | GGMP | 622552,622759,622777,622778, 622781,622785,622788,622790, 622793,622797,622800,622802, 622815,622818,622819,622855, 622856,622857,622858,622859, 622860,622861,622862,622863, 622864,622865,622866,622867 | 28 | 229.26 లక్షలు |
| 3 | Gen. Funds | 622458,622466,622474,622546, 622548,622549,622550,622551 | 8 | 26.85 లక్షలు |
| 4 | 15th FC | 622868,622869,622870,622871, 622872,622873,622874,622875, 622537 | 9 | 63.36 లక్షలు |
| 5 | SFC | 622876,622877,622878 | 3 | 25.44 లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e Procurment market నందు చూడవలెను. మరియు ఆఫీసు పనివేళలలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 19.05.2023 : 11.00 AM

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివర తేది : 23.05.2023 & 05.06.2023 : 11.00 AM

బిడ్స్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 23.05.2023 & 05.06.2023 : 11.15 AM

షరతులు : ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/ కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు
మదనపల్లె పురపాలక సంఘము.

## సంస్కృత అధ్యాపకుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రొద్దుటూరు అర్బన్ మే 19, ప్రభాతవార్త



మృతి చెందిన సంస్కృ త అధ్యాపకుని కుటుం బానికి చేయూత నిచ్చేందుకు గాను తోటి సంస్కృత అధ్యాప కులు ఆర్థిక సహాయం చేశారు. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన రాంప్రసాద్ గత 30 సంవత్సరాలుగా సంస్కృత అధ్యాపకునిగా పనిచేస్తూ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందారు. స్థానిక కుమ్మరకొట్టాలు వీధిలోనివాసం ఉంటున్న రాంప్రసాద్ తల్లి, వృద్ధా ప్యంలో ఆరోగ్యపరమైన కష్టాలను అనుభవిస్తున్నారని తెలుసుకొని, సంస్కృత అధ్యాపకులమంతా వెళ్లి, ఆమెను ఓదార్చి, 35 వేల రూపాయలు నగదును అందజేశారు. కార్యక్రమంలో కడప జిల్లా సంస్కృత అధ్యాపక సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి రమణ, జగన్, లోకేష్, పవన్ పాల్గొన్నారు.

## ఎంపీ అవినాష్ పట్ల సిబిఐ అధికారుల తీరు బాధాకరం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు మే 19, ప్రభాతవార్త



మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పట్ల సిబిఐ అధికారులు ప్రవర్తించిన తీరు అతి బాధాకరమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు వెళ్తూ మార్గమధ్యలో తన తల్లి అస్వస్థతకు గురై కింద పడిపోయిందని సమాచారం అందగా కన్న తల్లిని కాపాడుకునేందుకు కర్నూలు వైపు బయలు దేరారని తెలిపారు కానీ సిబిఐ విచారణను ఎదుర్కొంటున్న కారణంగా తన లాయర్ల ద్వారా తన తల్లికి ఆరోగ్యం సరిగాలేదని మరోసారి విచారణకు హాజరవుతారని సిబిఐకి సమాచారం అందించారన్నారు. కానీ సిబిఐ అధికా రులు ఆ సమాచారాన్ని విశ్వసిం చక దొంగను వెంబడించినట్లు ఎంపీ అవినాష్ రెడ్డిని వెంటాడే తీరు అత్యంత బాధాకరమన్నారు. ఒకపక్క తండ్రి జైల్లో మరోపక్క తల్లి అనారోగ్యంతో ఉన్నా తల్లిని చూడటానికి వీలు లేదన్నట్లు ప్రవర్తించడం అతి జుగుప్సాకరమన్నారు. చట్టంపై ఎంతో గౌరవం ఉన్న ఎంపీ అవినాష్ రెడ్డి అని, వివేకా కేసు విచారణలో ఇప్పటికే పలుసార్లు హాజరైన సంగతిని గుర్తు చేశారు. కన్నతల్లికి ఆరోగ్యం సరిగా లేదన్న మానవీయ కోణం లో సిబిఐ అధికారులు ఆలోచిం చక పోవడం శోచనీయమన్నారు. అలాంటి వ్యక్తిపై సిబిఐ అధికారులు సక్రమమైన పద్ధతిలో ప్రవర్తించి ఉంటే బాగుండు నని ఆయన అభిప్రాయ పడ్డారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట అని పేర్కొన్నారు. వివేక హత్య కేసును ఉపయోగించు కోవడం వల్ల ఓట్ల రూపంలో మేలు జరగవచ్చు ఏమో కానీ చంద్రబాబు వ్యక్తి త్వానికి మాయని మచ్చగా మిగులుతుందని విమర్శించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు పాల్గొన్నారు.

## బిజెపి ఛార్జ్‌షీటు దాఖలులో ప్రొద్దుటూరుదే ప్రథమ స్థానం

### బిజెపి రాష్ట్ర సమీక్ష సమావేశంలో గొర్రె శ్రీనివాసులుకు ప్రశంస

ప్రొద్దుటూరు మే 19, ప్రభాతవార్త




బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు వైకాపా ప్రభుత్వ అవినీతి అరాచక పాలనపై చార్జి సీటు దాఖలు చేసిన నియోజకవర్గాలలో ప్రొద్దు టూరు నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులకు ప్రథమ స్థానం దక్కిందని బిజెపి శ్రేణులు వెల్లడించాయి శుక్రవారం విజయవాడలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమా వేశం జరిగింది ఈ సందర్భంగా ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలో వైకాపా పాలనపై సమస్య లను గుర్తించడంలో కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు చొరవ అభినంద నీయ మని పార్టీ రాష్ట్ర నాయకులు ప్రశంసించినట్లు తెలిసింది అధికార పక్షం అరాచకాలు దౌర్జన్యాలు భూమాఫియా లాంటి మంచి సమస్య లను గుర్తిం చడం చార్జిషీటు దాఖలు చేయడంపై సమావేశంలో అభినందించి నట్లు తెలి సింది. చార్జిషీటు దాఖలులో ప్రొద్దుటూరు అసెంబ్లీ ప్రథమ స్థానం లో నిలిచిం దని ఈ సందర్భంగా కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు సమావేశంలో ప్రసంగిం చేందుకు రాష్ట్ర కమిటీ కోరినట్లు తెలిసింది. చార్జిషీటు దాఖలు చేసిన విధానం, గుర్తించిన పలు సమస్యలను ఉద్దేశించి సమావేశంలో ఆయన ప్రసంగిం చడంపై ప్రొద్దుటూరు బిజెపి శ్రేణులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## పేదల ఆత్మగౌరవం కించపరచేలా చంద్రబాబు వ్యాఖ్యలు

ప్రొద్దుటూరు మే 19, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చిన ఒక సెంటు ఇంటి పట్టాపై పేద ప్రజల ఆత్మగౌరవాన్ని కించ పరి చేలా ఒక సెంటు స్థలంలో శవాలు పూడ్చుకోవడానికి తప్ప సంసారానికి పనికిరావన్న చంద్రబాబు నాయుడు అనుచిత వ్యాఖ్యలను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు చేసిన అప్రజాస్వామిక అహంకార పూరిత అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యా లయం ఎదురుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిలో సుప్రీంకోర్టు తీర్పు మేరకు 50 వేల మంది నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసిన నేపథ్యం లో చంద్రబాబు పేదల ఇంటి స్థలాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని విమ ర్శించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎక్కడ జానెడు స్థలం పేదలకు ఇవ్వని చంద్రబాబు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వంలో సెంటు స్థలం నిర్మిం చుకునేందుకు లక్ష 80 వేల రూపా యల నగదు లబ్దిదారుడు 35 వేల ఖర్చుతో గృహ నిర్మాణం పూర్తవుతుందని పేర్కొన్నారు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చంద్రబాబు ప్రభుత్వ పాలనలో ఒక సెంటు ఫలాన్ని పేద ప్రజలకు ఇచ్చినట్లు నిరూపించడానికి స్థానిక టిడిపి నాయకులు ప్రజల ముందుకు రావాలని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీ దేవి నాగరాజు పద్మశాలియ రాష్ట్ర కార్పొరేషన్ చైర్పర్సన్ జింక విజయలక్ష్మి ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పర మురళి తుపాకుల వెంకటరమణ టౌన్ బ్యాంకు అధ్యక్షులు కుమార్ రెడ్డి ఉపాధ్యక్షులు అక్రం మహమ్మద్ గౌస్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొండా ధనలక్ష్మి వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి వైసిపి నాయకులు గంజికుంట శివారెడ్డి వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పగడాల దస్తగిరి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ మీగడ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## కమనీయం శ్రీవారి కల్యాణోత్సవం

బి.కొత్తకోట, మే 19, ప్రభాతవార్త:



మండలంలోని గట్టు గ్రామంలో వెలసిన ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవం శుక్రవారం రాత్రి జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవానికి పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను మాజీ టీటీడీ సభ్యులు ఆళ్లూరు సుబ్రమణ్యం దంపతులు ఊరేగిం పుగా తీసుకెళ్లి స్వామి వారికి సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామి వారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గట్టు గ్రామంతో పాటు పరి సర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 104 సంచార వైద్య సేవలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

కలికిరి, మే 19, ప్రభాతవార్త:



మండలంలోని గుండ్లూ రు గ్రామ పంచాయతీలోని కోర్నమిట్ట పల్లె గ్రామంలో శుక్రవారం జరిగిన 104 సంచార వైద్య సేవలను అన్న మయ్య జిల్లా డీఎం హెచ్‌వో డా.కొండయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 104 వైద్య సేవలకు వచ్చే ఓపీని పరిశీలించారు. మండలంలో జరుగుతున్న ఎంసీ డీసీడీ సర్వేకి సం బంధించిన రికార్డులను డీఎంహెచ్‌వో పరిశీలించారు. ఈ సంద ర్భంగా డీఎం హెచ్‌వో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యాధికారులు, వైద్యసిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సమయ పాలన పాటించి చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మేడికుర్తి వైద్యాధి కారి డా.చిన్నరెడ్డప్ప, ఎంఎల్‌హెచ్‌పీ నాగవేణి, ఏఎన్ఎం పుష్పలత, 104 పైలెట్ సయ్యద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచరాణ్మక అభివృద్ధి దర్శిని వేమన వాణి

### పుస్తకావిష్కరణలో వైవియు విసి ఆచార్య చింతా సుధాకర్

కడప మే 19, ప్రభాతవార్త



యోగివేమన విశ్వ విద్యాలయ ఆలోచనలు ఆచ రణ అభివృద్ధికి దర్శనిగా "వేమన వాణి" నిలవాలని ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. " శ్వవిద్యా లయం పరిపాలన భవనం " వేమన వాణి న్యూస్ లెటర్ " త్రైమాసిక పత్రికను చీఫ్ ఎడిటర్ కుల సచివులు ఆచార్య వై. పి. వెంకట సుబ్బయ్య, ఎడిటర్ ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి, సహసంపాదకులు డా.టి.సురేశ్ బాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ 36 పేజీలలో వేమన వాణి పత్రికను విశ్వ విద్యాలయ కీలక సమాచారంతో చాలా ఉన్నతంగా తీసుకువచ్చారని సంపాదక బృందాన్ని ఉపకులపతి అభినందించారు. రానున్న రోజుల్లో ఈ పత్రిక మరిం త విలువైన సమాచారంతో, మార్గదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. న్యాక్ ఉన్నత గ్రేడ్ సాధనకు మ్యాగజేన్ తోడ్పడుతుందన్నారు. కుల సచివులు ఆచార్య వై. పి. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మూడునెలల సమాచారం మొత్తం ఇందులో నిక్షిప్తమై ఉందన్నారు. వేమన వాణి సమాచారం విద్యాలయ ప్రగతికి దర్పణంగా నిలువనుందన్నారు. వేమనవాణి సంపాదకులు ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రగతిని తెలియజేసేలా త్రైమాసిక పత్రికను తీసుకొస్తున్నామన్నారు. భవిష్యత్తులో వేమన వాణి పత్రిక ను విలువైన వారధిగా మారుస్తామన్నారు. గ్రాఫిక్ డిజైనర్ సిహెచ్ వెంకటేష్ పత్రికను అందంగా డిజైన్ చేశారని ప్రశంసించారు.

## సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు క్యారంబోర్డు వితరణ

ప్రొద్దుటూరు అర్బన్ మే 19, ప్రభాతవార్త

ప్రొద్దుటూరులోని పుట్టపర్తి నారాయణాచార్యుల శాఖా గ్రంధా లయం, రామే శ్వరంలోని బాలబాలికల గ్రంధా లయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపు విద్యార్థులకు ప్రముఖ సాహితీవేత్త జింకా సుబ్రహ్మణ్యం తమ తల్లి జింకా రామ సుబ్బమ్మ జ్ఞాపకార్థం క్యారం బోర్డులను బహుకరిం చారు. శుక్రవారం ఉదయం జరిగిన వేసవి శిక్షణ శిబిరాలలో ఆయన పాల్గొని మాట్లా డుతూ విద్యార్థులు వేసవి సెలవులను వ్యర్థం కాకుండా ఈ శిక్షణ శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయని పిల్లలు కథలు చదవడం చెప్పడం పద్యాలు పాట లు క్యారం బోర్డ్ వంటి వాటిని నేర్చుకోవడం వల్ల వారి లో సృజనాత్మక శక్తి పెరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి గ్రంథాలయంలో తిరుపతమ్మ రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో ఇబ్రహీం సాహెబ్ ఇబ్రహీం సాహెబ్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌టిలో ఘనంగా ప్రారంభమైన ఈఆర్ఎస్ఈఎం-2023

ప్రొద్దుటూరు టౌన్, మే 19, ప్రభాతవార్త




సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాల నందు శుక్రవారం, శనివారం నిర్వహించే ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ "ఎమర్జింగ్ రీసర్చ్ ఇన్ సైన్స్, ఇంజనీరింగ్ అండ్ మేనేజ్ మెంట్ (ఈఆర్ ఎస్ఈఎం-2023) శుక్రవారం కళాశాలలో ఘనంగా ప్రారంభమైం దని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమము తమ కళాశాలలో నిర్వహించడం గర్వ కారణంగా వుందని, ఇప్పటికే ఎస్సారైటీ కళాశాల అన్ని రకాలుగా ముందంజ లో వుందని నాక్ బి ప్లస్ మూడు బ్రాంచ్ లకు ఎన్. బి. ఏ గుర్తిం పు పొందిందని, ఈఆర్ఎస్ఈఎం-2023కి 230 ప్రజెంటేషన్స్ వచ్చా యన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్టీయు - ఏ అనంతపురం వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ రంగజనార్దన్ మాట్లాడుతూ, జేఎన్టీయు ఏ అఫ్లియేటెడ్ కళాశాలల్లో ఒకటైనా ఎస్సారైటీలో ఫస్ట్ ఇంటర్ నేషనల్ ఈఆర్ఎస్ఈఎం - 2023 నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. టెక్నాలజీ డెవలప్మెంట్ ద్వారా మాత్రమే ఉద్యోగ అవకాశాలు పొందడానికి మార్గమన్నారు. ఇందుకోసం ఇండియన్ గవర్నమెంట్ 76వేల కోట్లు నిధులు సమకూర్చిందన్నారు. అనం తరం గౌరవ అతిధి డైరక్టర్ ఆఫ్ ఎన్ఐటిటిటిఆర్ ప్రొఫెసర్ ఉషా నటేషన్ మాట్లాడుతూ ప్రతిదేశం శాస్త్రపరిజ్ఞానము మీదనే ఆధార పడి వుంటుందని అన్నారు. ఇంజనీర్స్, సైంటిస్ట్ వారి వారి పరిశోధనలను ప్రదర్శించడానికి ఈ వేదిక ముఖ్య ఉద్దేశ్యము అన్నారు. సీనియర్ సైంటిస్ట్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్-బెంగుళూరు ప్రొఫెసర్ పట్నాయక్ సావనీర్‌ను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరు కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. వేంకటేశ్వరరెడ్డి, అకడమిక్ దీన్ సుబ్బారెడ్డి, హెచ్ఓడిలు, ఏఓ జగదీశ్వరరెడ్డి, పార్టిసిపెంట్స్ పాల్గొన్నారు.

## యువకుడిపై దాడి...ముగ్గురిపై కేసు నమోదు

కలికిరి, మే 19, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన బీడీ కాలనీకి చెందిన యువకుడు అజంతుల్లాపై ముగ్గు రు యువకులు దాడి చేసి గాయపరచ డంతో అజంతుల్లా ఫిర్యా దు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ఎన్.మధుసూదనాచారి తెలిపారు. ఏఎస్సై కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కలికిరిలో గురువారం రాత్రి రెండు గ్రూపు ల వారు ఘర్షణ పడడంతో వారిని చూసి అజంతుల్లా అనే వ్యక్తి నవ్వాడని మరో యువకులు చంద్రశేఖర్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, రెడ్డివెంకట వరప్రసాద్ అజం తులా ల్లాపై దాడి చేశారు. ఈ దాడిలో అజంతుల్లాకు రక్తగాయాలయ్యాయి. ఆయన్ను కలికిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొంది అనంతరం తనపై దాడి చేసిన నింది తులపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని ఏఎస్సైకి ఫిర్యాదు చేశారు. ఏఎస్సై వాల్మీకిపురం ఇన్‌ఛార్జి సీఐ నాగేంద్ర ఆదేశాల మేరకు నింది తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జగన్ పాలనలో కరెంటు కష్టాలు

### - తెదేపా నాయకుడు వి.ఎస్.అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, మే 19, ప్రభాతవార్త:



జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇ బ్బంది లకు గురవు తున్నా రని అందులో భాగంగా ఈ వేసవిలో పేద ప్రజలు కరెం టు కష్టాలు ఉన్నాయని ప్రతి పేద వాడి మీద కరెంటు ఛార్జీల బాదుడే బాదుడు వైసీపీ ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరొకటని తెదేపా నియోజకవర్గ ఇన్ ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం తెదేపా జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో వేసవిలో కరెంటు కోతలు ఉన్నాయని అబద్ధపు మాటలతో ప్రజలను మభ్య పెట్టే విధంగా ఆయన పత్రికలలో మీడియాలలో కథలు కథనాలుగా చిత్రీకరిస్తున్నారని అలాంటి వాటిని ప్రజలు కానీ రైతులు కానీ నమ్మే స్థితిలో లేరని మా నాయకుడు తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడును ప్రభుత్వ హయాం లో వేసవి కాలంలో కరెంటు కోతలనేవి లేకుండా విద్యుత్తు ఛార్జీలు పెరుగుదల లేకపోవడంతో సంతోషంగా జీవించారని నేడు కరెంటు కోతలు, విద్యుత్తు ఛార్జీల పెంపుతో అల్లాడిపోతున్నా రన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి కాలం చెల్లినట్లే అన్నారు. కార్యక్రమం లో తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సీఎస్ నాసర్ అలీ తదితరులు ఉన్నారు.

## చంద్రబాబుకు మతిభ్రమించిపట్లుంది - రాచమల్లు

రాజుపాళెం,

మే19,ప్రభాతవార్త.



మాజీ సియం చంద్రబాబుకు వయస్సు పెరిగేకొద్ది మతిభ్రమించి మాట్లాడుతున్నట్లు ఉన్నదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. జగనన్న ప్రభుత్వం పేదల ఇళ్ళ స్థలం ఒక సెంటు ఇస్తుంటే అది మరణించాక పూడ్చుకొనుటకు సరిపోదని విమర్శించటం చూస్తునంటే 72 సంవత్సరాల వయస్సులో కూడా ముఖ్యమంత్రి పదవి వ్యామోహంతో మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని, తనపరిపరిపాలనలలో ఎమాత్రం ఇళ్ళు కటించిఇచ్చారో,ఎంత స్థలం ఇచ్చారో ఆత్మవిమర్శచేసుకుండా మాట్లాడడటం విడ్డూరం అన్నారు.మండల పరిదిలోని పొట్టిపాడు గ్రామంలో శుక్రవారం గడపగడప కార్యక్రమంలో యస్‌సి కాలని వాసులకు ఇచ్చి హామి ప్రకారం రామాలయ నిర్మాణంనకు ఎమ్మెల్యే సొంత నిధులు రూ.5లక్షలు నగదును గ్రామస్తుల సమక్షంలో అందించారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ సహాయం చేయటం మానవధర్మ దానికి ప్రతిఫలం ఆశించరాదని ఎన్నికలలో ఓట్లలకు ముడిపెట్టవద్దని తెలుపుతూ మాగెలుపు రహస్యం సాటి మనుషులపట్ల ప్రేమ.సేవాతత్వం,నాయకుడిగా భాధ్యత సక్రమంగా నెరవేర్చటమే అని అన్నారు.ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి, యార్డు మాజీ వైస్ చేర్మేన్ సూర్యనారాయణరెడ్డి, శివనాగిరెడ్డి, దిలీప్‌కుమార్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, హరిచంద్రారెడ్డి, రాజారమ్మోహన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కొండయ్య తదితరులు పాల్గోన్నారు.

## తంబళ్లపల్లె పోలీసు స్టేషన్ పనితీరు భేష్

### - డీఎస్పీ కేశప్ప

తంబళ్లపల్లె, మే 19, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల పోలీసు స్టేషన్ పరిస రాలు, పనితీరు బాగుందని, మదనపల్లి డీఎస్పీ కేశవప్ప తెలిపారు. శుక్రవారం ఆయన తంబళ్ల పల్లె పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు పరిశీలించి సిబ్బంది పని తీరు, మహిళా పోలీ సుల సహకారం వారి పనితీరుపై ఆరా తీసిన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లా డుతూ మండలంలోని గుండ్లపల్లి పంచాయతీ మొరుసుపల్లి బురుజుకు చెందిన నరసిం హులు, లక్ష్మమ్మ దంపతులు ఆత్మహత్యకు పోలీసులకు ఎలాంటి సంబం ధం లేదని ఈ భూ వివాదం గత కొన్ని ఏళ్లుగా వారి మధ్య నడుస్తోందని దీంతో పాటు ఇంటి వద్ద కొన్ని సమస్యలు ఉండి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని ఆయన విలేకరులకు తెలిపారు. తంబళ్లపల్లె పోలీసు స్టేషన్ పరిధిలో ప్రశాంత వాతావరణం కొనసాగుతోందని భవిష్యత్తులో సైతం ఇదే పరిస్థితి కొనసాగేలా చర్యలు చేపడతామన్నారు. మండల పరిధిలోని సచివాలయాల్లో పని చేసే మహిళా పోలీసుల సహకారంతో నేరాలు పూర్తిగా అదుపులో ఉన్నాయని అదే విధంగా భవిష్యత్తులో సైతం వారి సహకారం మాకెంతో ఉపకరిస్తుందన్నారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ములకల చెరువు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివాంజనేయులు, ఎస్సై చంద్రమోహన్, ఏఎస్ఐ రెడ్డప్ప నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేటు డిగ్రీ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్, మే 19, ప్రభాతవార్త:



ఏపీ ప్రైవేటు డిగ్రీ కళా శాలల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించా లని ర్యాలీ నిర్వహించారు. మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడపని హరిత టూరిజం హోటల్ మీటింగ్ హాల్లో గ్రేటర్ రాయలసీమలోని 5 జిల్లాలు అనంతపురం, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల నుంచి దాదాపు 400 మంది పాల్గొన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి కూడా అధ్యక్షులు, కార్యదర్శులు, అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ముందుగా జిల్లా పరిషత్ నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ వద్ద ప్రారంభమై కోటిరెడ్డి సర్కిల్ మీదుగా హరిత హోటల్ వద్దకు చేరుకుంది. అనంతరం డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారాలపై చర్చించారు. ఏపీ ప్రైవేటు డిగ్రీ కళాశాలల తరుపున రాష్ట్రంలోని 10 అఫిలియేటెడ్ యూనివర్శిటీల పరిధిలో సుమారు 1100 డిగ్రీ కళాశాలలు నడుస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ చదవలేని ఎంతో మంది పేద విద్యార్థులకు తమ కళాశాలల ద్వారా విద్యను అందిస్తున్నామని చెప్పారు. 2023-24 విద్యా సంవత్సరం నుంచి అయినా విద్యార్థులకు చెల్లించాల్సి న ఆర్‌పీఎఫ్ (జేవీడీ) విద్యార్థి తల్లి ఖాతాలో కాకుండా కళాశాల ప్రిన్సిపల్ ఖాతాలో వేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రైవేటు డిగ్రీ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసి యేషన్ కడప జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, కార్యదర్శి వెంకట శీను, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర అధ్య క్షుడు గుండారెడ్డి, కార్యదర్శి రమనాజీ, ట్రెజరర్ వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి, అడ్వైజర్లు సుబ్బారెడ్డి, ద్వారకనాథ్‌రెడ్డి, పలువురు కళాశాల కరస్పాం డెంట్లు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు రైతు, ఆవు మృతి

సంబేపల్లె, మే 19, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దుద్యా ల గ్రామం పొట్టిరెడ్డి గారిపల్లెకు చెందిన గంగిరెడ్డి అనే రైతు, పాడి ఆవు మృతి చెందాయి. గ్రామస్థుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పొట్టిరెడ్డిగారిపల్లెకు చెందిన గంగిరెడ్డి తన పాడి ఆవును శుక్రవారం సాయంత్రం ఊరికి సమీపంలో ఉన్న పొలాల్లోకి మేత కోసం తీసుకెళ్లాడు. కొద్ది సేపటికి ఈదురు గాలులతో ఉరుములతో కూడిన వర్షం కురి సింది. వర్షం ఎక్కువ కావడంతో గంగిరెడ్డి తన ఆవును తీసుకొని సమీపంలో ఉన్న చెట్టు దగ్గరకు వెళ్లాడు. ఒక్కసారిగా పిడుగు పడడంతో రైతు, ఆవు అక్కడి కక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి ఎందాడు. మృతుడి భార్య జీవనోపాధి కోసం కువైట్‌కు వెళ్లారు.

## డీలర్లతో వ్యవసాయాధికారి సమావేశం

జమ్మలమడుగు, మే 19, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలం లోని డీలర్లతో మండల వ్యవ సాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వ్యవ సాయాధికారి మాట్లా డుతూ ఉన్నతాధికారుల ఆదేశా ల మేరకు ఖరీఫ్ సీజన్ ప్రారంభం సందర్భంగా ముందు జాగ్రత్తగా డీలర్లతో అవ గాహన సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క డీలర్ వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన వాటిని మాత్రమే రైతులకు అమ్మకాలు చేయాలని తెలిపారు. లైసెన్సు కలిగి ఉండాలని, దుకాణంలో లైసెన్సు కనపడేలా ప్రదర్శన చేయాలని డీలర్లకు సూచించారు. ధరల పట్టిక రాసి ఉంచుకోవాలన్నారు. ప్రతి వాటికి నగదు బిల్లు లు ఇవ్వాలని కోరారు. అనుమతి కలిగిన గోడౌన్‌లో మాత్రమే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను స్టోరేజీ చేసు కోవాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లు రోజు రాసి ఉంచుకోవాలన్నారు. అనుమతి లేని వాటిని రైతులకు అమ్మితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తా మని ఆయన హెచ్చ రించారు. ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే రైతులకు ఎరువులు, విత్తనాలు, ఇతర వాటిని విక్ర యించాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పలూరు ముద్దనూరు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లు పాల్గొన్నారు.

## ప్రైవేటు, ఆన్‌కాంట్రాక్ట్ బస్సులలో అధిక ఛార్జీలను అరికట్టాలి

### - ఆర్టీఐ అధికారికి వినతి..

కడప వైద్యవిభాగం, మే 19, ప్రభాతవార్త:



ప్రైవేటు ఆన్ కాంట్రాక్ట్ బస్సులలో వసూలు చేస్తున్న అధిక ఛార్జీలు అదుపు చేయా లని అలాగే అతివేగం నియం త్రించాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఎస్.ఎ.సత్తార్, సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్టీఐ) డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నుంచి విజయవాడ, హైదరాబాదు ప్రైవేటు బస్సుల టిక్కెట్ రూ.1900 అంటే ఆశ్చ ర్యం కలుగుతోం దని అది విమాన ఛార్జీ కాదని, బస్సు టిక్కెట్టే అన్నారు. సంక్రాంతి, ఇతర సీజన్లలో కూడా కాదని సాధారణ రోజుల్లో ఇంత మొత్తం ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమన్నారు. రాత్రి 11 గంటలకు బయలు దేరి హైదరా బాదు, విజయవాడలలో తెల్లవారుజాము 4.30 గంటలకు చేర్చడం వల్ల అతి వేగం వల్ల ప్రమాదాలు జరుగుతాయని తక్షణం అధిక ఛార్జీలు, బస్సుల వేగాన్ని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.జమీల్, ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

## సుందరయ్యకు ఘన నివాళి

కడప వైద్యవిభాగం, మే 19, ప్రభాతవార్త:



గొప్ప స్వాతంత్ర్య సమ యోధులు పుచ్చలపల్లి సుంద రయ్య వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. టీడీపీ నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య మాట్లా డుతూ ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు రైతాంగం పోరాట యోధుడు పుచ్చల పల్లి సుందరయ్య 17వ ఏటలోనే ఉన్నత పాఠశాలలో చదువుతూ గాంధీజీ నాయ కత్వం పట్ల ఆకర్శితులై స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొనడం జరిగింది. ఆయన ఎంపీగా గెలుపొంది పార్లమెంటుకు సైకిల్‌పైన వెళ్లి ప్రజల పక్షాన పోరాడే వారన్నారు. కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్, అబ్దుల్ రాయ ల్ కరీముల్లా, బండి జయశేఖర్, జిల్లా టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల నిర్వహణ భేష్

### - ఏపీడీ నందకుమార్‌రెడ్డి

తంబళ్లపల్లె, మే 19, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మ రంగా జరగడానికి ఉపాధి హామీ అధికార యంత్రాంగంపై ఏపీడీ నందకుమార్‌రెడ్డి ప్రశంసించారు. శుక్రవారం ఆయన మండలం లోని గంగిరెడ్డిపల్లి, అన్నగారిపల్లె గుండ్లపల్లి, గోపిదిన్నె,కొట్టాల సచివాలయాల పరిధిలోని పంచాయతీలలో ఏపీఓ రామన్నతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. అక్కడ జరుగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్ర స్థాయిలో సందర్శించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూలీలతో ముఖాముఖీ మాట్లాడుతూ ఏమ్మా ఈ వేసవి కాలంలో పనులు ఎలా జరుగుతున్నాయి, కూలీ గిట్టుబాటు అవుతోం దా అని ప్రశ్నించారు. వారు సమాధానం ఇస్తూ ఉదయాన్నే పనులకు వెళ్లి త్వర గా పనులు పూర్తి చేసి తిరిగి వస్తున్నామని మాకు కూలీ గిట్టుబాటు అవుతోందని మేము ఎక్కడ వలసలకు వెళ్లలేదని చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఏ పంచాయతీకి వెళ్లినా కనీసం 60, 70 మంది కూలీలు తక్కువ లేకుండా పనులు చేసుకోవడంపై ఆయన సంతృప్తి చెంది ఇదే విధంగా మండలంలోని ప్రతి పంచాయతీలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయడానికి ఉపాధి హామీ యంత్రాంగం మొత్తం కృషి చేయాలని ఉత్తేజపరిచారు. . ఆయన వెంట ఏపీవో రామన్నతో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు ఉన్నారు.

## మహిళలకు టైలరింగ్ శిక్షణ ఓ ఆర్థిక చేయూత : హరికృష్ణ

తంబళ్లపల్లె, మే 19, ప్రభాతవార్త:




తంబళ్లపల్లె మండలం లోని నిరుద్యోగ మహిళలకు టైలరింగ్ శిక్షణ భవిష్యత్తు లో వారికి ఓ ఆర్థిక చేయూతగా నిలుపగలదని జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి హరికృష్ణ తెలి పారు. శుక్రవారం తంబళ్లపల్లె ఐటీఐలో మూడు నెలలుగా 30 మంది మహిళ లు శిక్షణ పొందిన వారికి ఆయన సర్టిఫికెట్లు మంజూరుతో పాటు ఉద్యోగ నియా మక పత్రాలను అందజేయడం జరిగింది. డీఆర్‌డీఏ ఏపీఎం గంగా ధర్ మాట్లా డుతూ నిరుద్యోగుల కోసం ఐటీఐలో స్కిల్ హబ్ ఏర్పాటు చేయడం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కృషి ఫలితమే అన్నారు. యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా సాంకేతిక విద్య ద్వారా ఉపాధి పొందేందుకు ముందుకు రావాలన్నారు. స్కిల్ హబ్‌లో శిక్షణ పొందిన మహిళలకు మండల సమైక్యల ద్వారా రుణాలు ఇప్పించి వారి జీవనోపాధికి బాటలు వేస్తామని హామీ ఇచ్చారు. ఐటీఐ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఐటీఐలో స్కిల్ హబ్ ఏర్పాటు చేయడం నిరుద్యోగ యువతకు వరమన్నారు. కార్యక్రమంలో ఏడీఎస్ డీఈ ఆరిఫ్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చౌదయ్య, టైలరింగ్ మాస్టర్ ప్రమీల, సిబ్బంది పాల్గొన్నారు.

## దిశ పోలీసు స్టేషన్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు

కడప క్రైం, మే 19, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు యంత్రాం గం ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చేం దుకు చలివేంద్రాన్ని ఈనెల 18న ప్రా రం భించారు. శుక్రవారం కడప దిశ పోలీ సు స్టేషన్ ఆవరణలో డీఎస్పీ ఎస్.రమా కాంత్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రా రంభించారు. కార్యక్రమంలో వినయ్‌కు మార్‌రెడ్డి, ద్వారక, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

**పాసుపోర్టు పోయినది**

సలవ లక్ష్మీరవళిక s/o సలవ నాగరాజ, డి. నెం.4/61,పాపన్నగారిపల్లి,గుండ్లపల్లి (గ్రా॥) (పో॥),కెవి.పల్లి (మం॥), అన్నమయ్య జిల్లా, ఏపి. పాపన్నగారిపల్లె నుంచి టి.సుం దుపల్లె మండలంకు ప్రయాణిస్తుండగా పాసు పోర్టు నెం.జి2555190 ఒరిజినల్ పాసుపోర్టు పో యినది. దొరికినచో పై అడ్రస్సుకు తెలుపుగలరు.

## ముంపువాసులకు భూములు మంజూరు చేయాలి



మాట్లాడుతున్న బీసి చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.సి.రమణ.

బద్వేలు, మే 19 ప్రభాతవార్త :

అట్లూరు మండలం నల్లాయపల్లె గ్రామ పొలంలో సుమారు 20 సంవత్సరముల నుండి భూములను సాగు చేసుకుంటున్న అట్లూరు మండలానికి చెందిన సోమశిల ముంపువాసులకు మరియు ఎక్కడ సెంటు భూమి లేని వారికి భూములు మంజూరు చేయాలని బీసి చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.సి.రమణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బీసీ చైతన్య సమితి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములు లేని ముంపువాసులకు భూములు కేటాయించాలని కోరారు. బద్వేలు నియోజకవర్గంలో వందలాది ఎకరాలు భూములు ఉన్నవారికి బినామీ పేర్లతో మంజూరు చేస్తున్నారని తెలిపారు. భూ సర్వే చేసినపుడే భూమి లేని వారికి న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో పలువురు బీసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 1000 మందికి మజ్జిగ వితరణ సంతోషకరం

**బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి సేవలు అభినందనీయం**

**- దినేష్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ డా॥ కె.వెంకట శివ దినేష్**



మజ్జిగ వితరణ చేస్తున్న డా॥ వెంకట శివ దినేష్, డా॥ వెంకట శివ దినేష్‌ను సత్కరిస్తున్న దృశ్యం.

బద్వేలు అర్బన్, మే 19 ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి తండ్రి కీ॥శే॥ బాల సుబ్బారెడ్డి, తల్లి కీ॥శే॥ సుశీలమ్మ జ్ఞాపకార్థం శుక్రవారం మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద 1000 మందికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని దినేష్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ డా॥ కె.వెంకట శివ దినేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం డా॥ వెంకట శివ దినేష్ మాట్లాడుతూ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 1000 మందికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని సహృదయంతో ముందుకొచ్చి చేపట్టడం అభినందనీయం అన్నారు. గతంలో ఆర్టీసి బస్టాండ్ ప్రాంతంలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరాయంగా ప్రజలకు చల్లని మంచినీరు అందించడమే కాకుండా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో అన్నదాన కమిటీ ఛైర్మెన్‌గా ప్రతి వారం దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందారన్నారు. అలాగే ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆలయాన్ని అత్యంత సుందరీకరణ చేయడమే కాకుండా ఆలయ ప్రాంగణంలో అనేక రకాల మౌళిక వసతులు ఏర్పాటు చేస్తూ స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయడంలో వారికి సాటి లేరన్నారు. ముఖ్యంగా రోజు రోజుకూ అధికంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా వారు ముందుకొచ్చి మజ్జిగ వితరణ చేపట్టడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర పబ్బతి చంద్రశేఖర్, ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ మెంబర్ జొన్నలగడ్డ సుధాకర్, వల్లంకొండు అనీత్, చెక్కా అనీల్, పెసల సుధాకర్, ఉరిమి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానంపల్లె, కొత్తపల్లె ప్రజల భూ సమస్యలు పరిష్కరించాలని సబ్‌కలెక్టర్‌కు సిపిఐ వినతి

రాజంపేట అర్బన్, మే 19 ప్రభాతవార్త



ఓబులవారిపల్లె మండలం జ్ఞానంపల్లె, పుల్లంపేట మండలం కొత్తపల్లె గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించాలని సిపిఐ నేతలు సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌ను కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. జ్ఞానంపల్లె పేదలకు ఇంటిస్థలాల హద్దులు చూపించాలని డిమాండ్ చేశారు. కొత్తపల్లె గ్రామంలో రోడ్డు సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు సిపిఐ నేతలు జ్యోతి చిన్నయ్య, దార్ల రాజశేఖర్, సల్వం కుమార్, నాగేశ్వరరావు, రాజంపేట నియోజకవర్గ నేతలు శివరామకృష్ణదేవర, ఎంఎస్ రాయుడు, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సంక్షేమ పథకాలే

రాయచోటి, మే 19ప్రభాతవార్త:



కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సంక్షేమ పథకాలే నిదర్శనమని రాయచోటి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎస్. అల్లా బకాష్ సీఎల్పీ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న సిద్ధరామయ్యకి అభినందనలు తెలియజేశారు. కర్నాటకలో అధికార బిజెపి కుట్రలను ఎత్తుగడలను కర్నాటక రాష్ట్ర ప్రజలు అభిమానంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుటకు నిరంతరం కృషి చేసిన కర్నాటక పిసిసి అధ్యక్షులు డి.కె. శివకుమార్‌కి అభినందనలు తెలియజేశారు. అదే తరుణంలోనే ఆంధ్ర రాష్ట్రం కూడా 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిసిసి డెలిగేట్ ఎస్.ఎండి. గౌస్, పిసిసి జనరల్ సెక్రటరీ ఖదీర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు వెంకటరమణ, పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవ ఉత్తమ సేవారత్న అవార్డు అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.ఎస్. నారాయణరెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, మే 19ప్రభాతవార్త:



కడప జిల్లా కలసపాడు ఆపద్బాంధవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దామా మధుసూదన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు జిల్లా కావలి ఎస్‌విఎస్ కళ్యాణమండపంలో తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ గుండె నిపుణులు డాక్టర్ ఎన్. ప్రభాకర్‌నాయుడు, గౌరవ పెద్దలు పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేసే సేవలు వెలకట్టలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్, నెల్లూరు జిల్లా ఎన్జీవో సంఘం గౌరవాధ్యక్షులు, వెల్ఫేర్ అధికారి ఎస్. బాషా, డాక్టర్ కర్నాటి రోహిత్, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ అలం శ్రీనివాసులు తదితరులు పాల్గొని సంఘసేవకులు బి.ఎస్. నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. బి.ఎస్. నారాయణరెడ్డి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు నడవాలని గిద్దలూరు, బద్వేలు తాలుకా ప్రజలు ఆశీర్వదించారు.

## చంద్రబాబు కించపరిచే విధంగా మాట్లాడటం తగదు

**- రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మెన్ పులి సునీల్ కుమార్**

బద్వేలు అర్బన్, మే 19 ప్రభాతవార్త :


మాట్లాడుతున్న స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మెన్ పులి సునీల్ కుమార్.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితులు, బీసి, మైనారిటీలను కించపరిచే విధంగా మాట్లాడడం తగదని ఆంధ్రప్రదేశ్ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మెన్ పులి సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా సువర్ణ పరిపాలన అందిస్తున్నారని, అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు ఉండాలనే ఉద్దేశ్యంతో జగనన్న కాలనీలు కాలనీలు చూసి ఓర్వలేని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కించపరిచే విధంగా మాట్లాడడం సరి కాదన్నారు. జగనన్న కాలనీలో పక్కా గృహాలకు అర్బన్ పరిధిలో సెంటు, రూరల్ పరిధిలో ఒకటిన్నర సెంటు స్థలంలో పక్కా గృహాలు నిర్మిస్తుంటే ప్రతిపక్ష నేతలు ఒక శ్మశానంతో పోల్చి ఒక సెంటు స్థలంలో ఇళ్లు నిర్మిస్తారా అంటూ హేళనగా మాట్లాడడం ఎంత వరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం అంటూ చెప్పుకునే ఈ పెద్ద మనిషి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏదో ఒక రకంగా బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించినప్పటికీ అమరావతిలో మాత్రం చంద్రబాబు, అతని మద్దతుదారులు సైందవుల్లా అడ్డుపడ్డారని, చంద్రబాబు నాయుడు అన్ని వర్గాలకు కాకుండా కేవలం ధనికులు, సంపన్నులు మాత్రమే అమరావతిలో ఉండాలని మాస్టర్ ప్లాన్ తయారు చేసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వాటిని బ్యాలెన్స్ చేస్తూ సరైన నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. సెంటు స్థలం శవాలు పూడ్చడానికి అంటున్న చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చింది చూస్తే కేవలం 16 గజాలు కామన్ ఏరియా తీసేస్తే వచ్చేది అదే అని, నీవు దారాలంగా ఇచ్చి ఉంటే జగన్‌మోహన్ రెడ్డిని అడగవచ్చన్నారు. చంద్రబాబు నాయుడు దళితులకు సమాధానం చెప్పాలన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోని చంద్రబాబు నాయుడు దళితులకు క్షమాపణ చెప్పి మరో సారి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. రాష్ట్రం విడిపోయి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అనతి కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేసిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, గొడుగునూరు ప్రతాప్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జడ్‌పి నిధులతో ముస్లిం స్మశానవాటికలో 3 లక్షల వ్యయంతో బోరు

రాజంపేట అర్బన్, మే 19 ప్రభాతవార్త


బ్రాహ్మణపల్లె వద్ద ముస్లిం స్మశానవాటికలో బోరు వేస్తున్న దృశ్యం

రాజంపేట మున్సిపాలిటి పరిధిలోని మైనార్టీలకు కేటాయించిన స్మశానవాటికలో బోరు, నీటిసౌకర్యం కల్పించేందుకు జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి జడ్‌పి నిధుల నుంచి 3 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు శుక్రవారం స్మశానవాటికలో బోరు డ్రిల్లింగ్ వేశారు. నిధులు మంజూరు చేసినందుకు జడ్‌పి ఛైర్మన్‌కు ముస్లిం నేతలు జాహిద్‌అలీ, మసూద్ అలీఖాన్, కౌన్సిలర్‌లు న్యామతుల్లా, మున్నా, నజీర్, షఫివుల్లా, అబూబకర్, హుస్సేన్, మౌలాలి, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి


కా॥ సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం.

బ్రహ్మంగారి మఠం, మే 19 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన బ్రహ్మంగారి మఠంలోని సుందరయ్య భవనం నందు దక్షణ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, తొట్ట తొలి పార్లమెంటు ప్రతిపక్ష నేత, కమ్యూనిస్టు గాంధీ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని ఘనంగా సీపీఎం బ్రహ్మంగారి మఠం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండల కార్యదర్శి గోవిందు కామ్రేడ్ సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం పేదల కోసం, వారి హక్కుల కోసం జీవితాంతం నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడని, నాటికి, నేటికీ పార్లమెంటుకు సైకిల్ పై వెళ్ళిన ఒకే ఒక్క వ్యక్తి సుందరయ్య అని, ప్రజా ఉద్యమం కోసం బిడ్డలను సైతం వద్దనుకొని కడ వరకు నిలబడ్డారని, దేశంలో కూలీల కోసం మొట్ట మొదట సంఘం ఏర్పాటు చేసిన మహనీయుడని, జీవితాంతం తాను నమ్మిన మార్క్సిస్ట్ సిద్ధాంతం కోసం పనిచేశారని, తన యావదాస్థిని పార్టీ కోసం వ్రాసి ఇచ్చిన నిస్వార్థ ప్రజా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని, విశాలాంధ్రలో ప్రజా రాజ్యం రావాలని ఆశించాడని, బ్యాంకులు, పరిశ్రమలు, రైల్వే స్టేషన్లు, నదీ జలాల సమస్యల పరిష్కారం కోసం ఆనాడే సూచించిన గొప్ప మహోన్నత వ్యక్తి సుందరయ్య అని, ఆయన కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం మనమందరం కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అజయ , భాస్కర్, రాహుల్, చింటు, అరవింద్, దేవా తదితరులు పాల్గొన్నారు.

## బూతుస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

కడప వైద్యవిభాగం, మే 19, ప్రభాతవార్త:



కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గ కేంద్రంలోని షాదీఖానా ఫంక్షన్ హాలులో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేరువ సూర్య వంశీ యాదవ్ ఆధ్వ ర్యంలో యూత్ జోడో బూత్ జోడో అసెంబ్లీ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎస్‌ఎండీ నజీర్ హాజరయ్యారు. ముందుగా స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం నియోజక వర్గానికి సంబంధించిన యూత్ కాంగ్రెస్ నాయకులతో యూత్ జోడో బూత్ జోడో ఆవశ్య కతను గురించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి యూత్ జోడో బూత్ జోడో రానున్న రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో యువతే కీలకబూమిక పోషించ బోతుందన్నారు. యువతకు రాజకీయ అవకాశాలు ఎక్కువగా ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ప్రతి బూతులో ఐదు మందితో కూడిన కమిటీ వేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూతులో యూత్ కమిటీ ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిలానీ బాషా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మౌలాలి, ఫజల్ రెహమాన్, గౌస్, కలందర్, ప్రదీప్, పండిట్ విజయ్, లేబర్ సెల్ ఎల్లయ్య, ఎస్సీ సెల్ భాస్కర్ పాల్గొన్నారు.

## పంటనష్టం రైతన్నలకు దిగులు వద్దు...

**అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్**



రైల్వేకోడూరు రూరల్, మే 19 ప్రభాతవార్త

గురువారం సాయంత్రం ఆకస్మికంగా వీచిన పెనుగాలులకు రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె, చిట్వేలి, కోడూరు మండలాల్లో దాదాపు 2 కోట్ల రూపాయల అరటిపంట నష్టం జరిగినట్లు అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక డాల్ఫిన్‌డేల్ పాఠశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైల్వేకోడూరు మండలంలో అనంతరాజుపేట, వివి కండ్రిక, ఓబనపల్లె గ్రామాల్లో 121 ఎకరాలు, ఓబులవారిపల్లె మండలంలో బొమ్మవరం గ్రామంలో 10 ఎకరాల అరటి పంట పూర్తిగా పడిపోయిందని, చిట్వేలి మండలంలోని సిద్దారెడ్డిపల్లె, సిఎం రాచపల్లె, నాగవరం, రైతుభరోసా కేంద్రాల పరిధిలో 60 ఎకరాల అరటి పంట నష్టం జరిగిందని ఆయన వివరించారు. అదేవిధంగా పంటనష్టాన్ని తెలుసుకున్న పంజం సుకుమార్‌రెడ్డి విజయవాడలోని ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద నుండి హుటాహుటిన అరటిపంట నష్టపోయిన ప్రాంతాల్లో ఉద్యానశాఖ అధికారి ఆసియా, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితర నాయకులతో ఆయన పంటను పరిశీలించి నష్టపోయిన పంట నష్టాన్ని సంబంధిత అధికారుల ద్వారా పంటనమోదు చేసి ఆయా కేంద్రాల్లో రైతులు వివరాలు సేకరించాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా దాదాపు 2 కోట్ల రూపాయల వరకు అరటిపంట నష్టం వాటిల్లిందని, ఈ విషయాన్ని సంబంధిత వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అరటి పంట నష్టపోయిన రైతులను ఆదుకొంటామని సుకుమార్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో ప్రకృతి ద్వారా నష్టపోయిన రైతులను రైతు ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నష్టపోయిన రైతులకు వేగవంతంగా పంటనష్టాన్ని అందజేయడంలో ఆయనకు ఆయనే సాటి అని పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు.

## వ్యర్థాలను డ్రైనేజి చాంబర్లలో వేయవద్దు


నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనరు నరసింహారెడ్డి

పులివెందుల రూరల్, మే 19, ప్రభాతవార్త ః

వ్యర్థాలను డ్రైనేజి చాంబర్లలో వేయవద్దని మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి సూచించారు. పులివెందులలోని క్రిష్టియన్ లైన్, బలిజ సంఘం, తదితర ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. చెత్తాచెదారాలను ఇళ్ల వద్దకు వచ్చే చెత్తసేకరణ సిబ్బందికి అందించాలని కోరారు. అనంతరం జగనన్న హౌసింగ్ కాలనీలో జరుగుతున్న ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పనులను సచివాలయ అమెనిటీ సెక్రెటరీలు నిత్యం పరిశీలించాలన్నారు.

## ఏకగ్రీవంగా ఐటా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

వేంపల్లె, మే 19, ప్రభాతవార్త ః


జిల్లా కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు.

ఆలిండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా) జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ఐటా రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్, జాతీయ కార్యదర్శి షాకీర్‌హుసేన్‌లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మద్రాస జహరాలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ భారతదేశంలో ఏకైక జాతీయ ఉపాధ్యాయ సంఘం ఐటా అన్నారు. ఇది ఉపాధ్యాయుల హక్కుల గురించి కాదు.. బాధ్యతల గురించి కూడా ఉపాధ్యాయులకు పదే పదే గుర్తుచేసే సంఘమని తెలిపారు. జిల్లా నలుమూలల నుండి హాజరైన ఉపాధ్యాయులు ఎస్.నజీర్‌బాషా గారిని జిల్లా అధ్యక్షునిగా, ఎస్.అబ్బాలీను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎస్ఎం ఖాదర్, ఎస్.మహమ్మద్ అలీ, జాయింట్ సెక్రెటరీలుగా బి.ఫకృద్దీన్, జుబైర్, కోశాధికారిగా అబ్దుల్ కలాంలు ఎన్నికయ్యారు.

## హిందీ వ్యాకరణం పై ఆవగాహన

ఒంటిమిట్ట, మే19, ప్రబాతవార్త:



గ్రందాలయ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో బాగంగా శుక్రవారం విద్యార్థులకు హిందీ వ్యాకరణంపై ఆవగాహన కల్పించారు. శుక్రవారం ఒంటిమిట్టలోని గ్రందాలయంలో హిందీ ఉపాద్యాయుడు ఫయాజ్‌వల్లి విద్యార్థులకు వ్యాకరణంపై ఆవగాహన కల్పించారు. తరువాత పుస్త కపఠనం, కథలు చెప్పించారు. విద్యార్థులకు తెలుగులో డిక్లేషన్ పెట్టడమైనది. ఆటలలో బాగంగా క్యారమ్స్ మ్యూజికల్స్ చైర్స్ మరియు కబడీ మొదలగు ఆటలు ఆడిం చారు. ఈ కార్యక్రమంలో గ్రందాలయదికారిసుదాకర్ ,విద్యార్థులుపాల్గొన్నారు.

## వాలంటీర్‌ల వ్యవస్థ దేశానికే గర్వకారణం

## ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి

నందలూరు, మే 19 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వాలంటరీ వ్యవస్థ రాష్ట్రంలోనే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా అభినందనలు అమలు చేయాలనే విధంగా ఏర్పాటు చేయడం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనత అని ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్‌లు చేసిన సేవా కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం వారిని గుర్తించి వారికి సేవా వజ్రా, సేవారత్న, సేవా మిత్రా అని కేటగరీలుగా విభజించి వారికి ప్రభుత్వం నుంచి సత్కారం, నగదు బహుమతులను అందివ్వడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఇందులో భాగంగా నందలూరులో ఉన్న 175 మంది వాలంటర్లలో ఐదుగురికి సేవారత్న కింద 20 వేల రూపాయలు, 158 మందికి సేవా మిత్ర కింద 10 వేల రూపాయలు నగదును రాష్ట్ర ప్రభుత్వం అందించిందని ఆయన అన్నారు. ఈ విధంగా గుర్తింపు పొందడం అనేది ఒకవిధంగా వారికి అన్నివిధాల ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ నెల నుంచి ప్రతి సచివాలయంలో వాలంటీర్ల అవగాహన సంబంధించి ప్రోగ్రామ్‌లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యం, ఎపిఎం వసుందర, అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కోఆప్షన్ సభ్యులు పఠాన్ కల్లిముల్లాఖాన్, సచివాలయం-3 వాలంటీర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతుల ఆత్మహత్యపై డిఎస్‌పి విచారణ

మదనపల్లె, క్రైం, మే 19 ప్రభాతవార్త:


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి

మదనపల్లె పట్టణంలోని అనపగుట్టలో వృద్ధ దపంతుల ఆత్మహత్యపై మదనపల్లె డిఎస్‌పి కేశప్ప రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణలు శుక్రవారం విచారణ నిర్వహించారు. తంబళ్లపల్లె మండలం మురుసుపల్లె బురుజు గ్రామానికి చెందిన జి.నరసింహులునాయుడు, అతని సోదరుడు ఆపళ్‌నాయుడుకు మధ్య కొంతకాలంగా భూ వివాదం ఉండగా ఈనెల 17న అప్పళ్ళనాయుడు తంబళ్లపల్లె పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. అయితే ఎస్ఐ నరసింహులునాయుడుకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించుకోవాలని చెప్పాడు. దీంతో నరసింహులునాయుడు తన భార్య వెంకటసుబ్బమ్మకు అనారోగ్యంగా ఉందని విరుపాక్షపురానికి వెలుతున్నానని తరువాత వచ్చి సమస్య పరిష్కరించుకుంటానని చెప్పాడు. తన భర్యాకు అనారోగ్యంగా ఉందని తెలసి కూడా తన సోదరుడు అప్పులనాయుడు ఆస్థికోసం తనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడని మనస్థాపానికి గురైన అతను గురువారం అర్థరాత్రి ఇంటిలో తన భర్యాతో కలసి శీతలపానియంలో పురుగులమందు కలుపుకొని తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు వారిని గుర్తించి హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ భార్యాభర్తలు మృత్యువాతపడ్డారు. శుక్రవారం వారి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. జిల్లా ఎస్‌పి గంగాధర్‌రావు ఆదేశాను సారం మృతుడి కుమారులకు కుటుంబసభ్యులకు మదనపల్లె డిఎస్‌పితో పాటు సిఐ విచారించారు. తంబళ్ళపల్లె పోలీసుల వేధింపులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకొన్నారు. దీనిపై బాధితులు మాట్లాడుతూ గత రెండేళ్ళుగా తమ చిన్నాన్న ఆస్థికోసం వేధింపులకు గురి చేస్తున్నారని గతంలో కూడా పలుసార్లు పంచాయితీలు జరిగాయన్నారు. అయితే ఈ సారి పోలీసులకు ఫిర్యాదు చేయడం, అనారోగ్యకారణాల వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలిపారు. దంపతులు ఆత్మహత్యపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని వారు తెలిపారు.

## నేడు శ్రీ మంచాలమ్మ తిరుణాల మహోత్సవం

సంబేపల్లి, మే 19ప్రభాతవార్త:



సంబేపల్లి మండలం నారాయణరెడ్డిపల్లి గ్రామం యర్రగుంట్లలో శనివారం రాత్రి శ్రీ మంచాలమ్మ తిరుణాల మహోత్సవానికి మాజీ సర్పంచ్ శానంపల్లి వెంకటసుబ్బయ్యనాయుడు, ఆ ఊరి ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. సాయంత్రం వేద పండితులు అమ్మవారికి అభిషేకం నిర్వహించి పుష్పాలతో అలకరించి పూజ పూర్తయిన తర్వాత భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుంటారు. రాత్రి 10 గంటల సమయంలో అమ్మవారి కోసం పల్లకి ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాన్ని పల్లకిలో ఉంచి బాణాసంచా పేలుస్తూ డప్పులతో అమ్మవారి పల్లకిని ఊరంతా మెరవని తీస్తారు. మెరవని పూర్తయిన తర్వాత పల్లకిని గుడిచుట్టూ తిప్పి ఆలయంలోకి తీసుకెళ్తారు. తరువాత తెల్లవారుజామున భక్తులు బోనాలతో అమ్మవారి గుడికి చేరుకొని పూజలు చేసి టెంకాయలు కొట్టిన తర్వాత ఆలయం ముందర ఊరేగింపుగా తీసుకొచ్చిన కోళ్లను, పొట్టేలను బలిచ్చి వారి మొక్కులు చెల్లించుకుంటారు.

## ఆదర్శ నాయకుడు సుందరయ్య



గాలివీడు, మే 19ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్. ఓబులమ్మ, సిఐటియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. భాస్కర్, ఎం. లక్ష్మీదేవిలు మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య మరణించి 38 సంవత్సరాలు గడిచిన ఆయన ఆచరించిన సిద్ధాంతం విలువ నేటికి ఆదర్శప్రాయమన్నారు. సమాజంలో రోజురోజుకు మార్పులు జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సుందరయ్య చేసిన త్యాగాలు, ఆయన ఆచరించిన విలువలు భావితరాలు ఆదర్శప్రాయంగా తీసుకోవాలన్నారు. రాజ్యాంగ విలువలను వ్యాపింపచేసేలా విద్యావ్యవస్థ ఉండాలని దీనిని కాపాడేందుకు గతంలో సుందరయ్య చేఉసిన పోరాటాలను మనం గమనంలో ఉంచుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అలీఖాన్, షఫీ, రమేష్, గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ వినోద్‌కుమార్

పులివెందుల, మే 19, ప్రభాతవార్త ః

పులివెందుల ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఆవరణలో నూతన మినరల్ వాటర్ చలివేంద్రాన్ని శుక్రవారం డీఎస్పీ వినోద్‌కుమార్ ప్రారంభించారు. ట్రాఫిక్ ఎస్సై హాజీవలి ఆధ్వర్యంలో బాటసారుల ప్రయోజనాలే లక్ష్యంగా వేసవి తీవ్రతకు ఉపశమనం కలిగించే చర్యల్లో భాగంగా మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అనేక ప్రభుత్వ కార్యాలయాలకు చేరువలో ప్రజలకు సేవలు అందించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంజన్నను దర్శించుకున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి

పులివెందుల, మే 19, ప్రభాతవార్త ః



పులివెందుల కదిరి రోడ్డులో కొలువైన శ్రీ అభయ ఆంజనేయస్వామిని శుక్రవారం వైఎస్ అభిషేక్‌రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఇందులో భాగంగా ఆలయ నిర్వాహకుడు షరీఫ్ ఆహ్వానం మేరకు ఆయన అంజన్నను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

